


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 11-12-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 78 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## భాజపా ఓటమికి
# కలిసి పనిచేస్తాం

**● ముగిసిన భాజపాయేతర పార్టీల సమావేశం ● నేడు రాష్ట్రపతిని కలవాలని నిర్ణయం**



దిల్లీ: భాజపాయేతర కూటమి ఏర్పాటే లక్ష్యంగా సమావేశమైన 14 పార్టీల భేటీ ముగిసింది. పార్లమెంట్ అనెక్స్ హాలులో యూపీఏ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్, మాజీ ప్రధాని మన్మోహన్, తెదేపా అధినేత చంద్రబాబు, తృణమూల్ అధినేత్రి మమతా బెనర్జీ, ఎన్సీపీ అధ్యక్షుడు శరద్‌పవార్, జేడీఎస్ అధినేత దేవెగౌడ, వామపక్ష పార్టీల నేతలు సీతారాం ఏచూరి, సురవరం సుధాకర్‌రెడ్డి తదితరులు సమావేశ మయ్యారు. భేటీ ముగిసిన అనంతరం రాహుల్ గాంధీ, చంద్రబాబు మీడియాతో మాట్లాడుతూ చర్చించిన అంశాలను వివరించారు.

ప్రజాస్వామ్య వ్యవస్థలను భాజపా నిర్వీర్యం చేసిందని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ అన్నారు.

భాజపా అవినీతి, రఫేల్ విమానాల కొనుగోలులో అక్రమాలపై ఈరోజు అన్ని పార్టీలతో చర్చించినట్లు తెలిపారు. పెద్దనోట్ల రద్దుకు వ్యతిరేకంగా పార్టీలన్నీ పోరాడతాయని.. భాజపా ఓటమికి కలిసి పనిచేయాలని తామంతా నిర్ణయించినట్లు రాహుల్ చెప్పారు. పార్లమెంట్ లోపల, బయట చేపట్టే ఆందోళనలపై సమావేశంలో చర్చించామని తెదేపా చంద్రబాబు చెప్పారు. విపక్ష పార్టీలకు చెందిన నేతలంతా రేపు రాష్ట్రపతిని కలుస్తారని ఆయన వెల్లడించారు. దేశంలోని వ్యవస్థలను భాజపా నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం భ్రష్టు పట్టించిందని చంద్రబాబు పునరుద్ఘాటించారు. తరువాయి 2లో..

# ఈ రోజును గుర్తుంచుకుంటా

**● ఈ సందర్శన గొప్ప అనుభూతినిచ్చింది ● ఏయూకి ఏం చేయగలమో పరిశీలిస్తాం**
**● విశ్వవిద్యాలయాలు పరిశోధనలకు ప్రాధాన్యతనివ్వాలి ● విశాఖ ఎంత డైనమిక్ నగరమో ఇప్పుడు తెలిసింది**
**పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా**



విశాఖ సిటీ : ఆంధ్రా విశ్వవిద్యాలయాన్ని సందర్శించడం గొప్ప అనుభూతినిచ్చిందని పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా అన్నారు. సోమవారం ఆయన ఆంధ్రా విశ్వవిద్యాలయం (ఏయూ) పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వరుసగా నాలుగో ఏడాది నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. ఏయూ అలుమినీ -2018 సావనీర్‌ను ఆవిష్కరించిన అనంతరం తరువాయి 2లో..

### అడిలైడ్ టెస్టులో ఆస్ట్రేలియాపై భారత్
## ఘనవిజయం

వార్త 8లో..

### ఉర్జిత్ పటేల్
## రాజీనామా

వార్త 8లో..




## విజయ్ మాల్యాను
# భారతదేశానికి అప్పగించండి : లండన్ కోర్టు




లండన్ : బ్యాంకు రుణాల ఎగవేతదారు విజయ్ మాల్యాను భారతదేశానికి అప్పగించాలని వెస్ట్‌మినిస్టర్ కోర్టు సోమవారం ఆదేశించింది. రూ.9 వేల కోట్ల మేరకు బ్యాంకులను మోసం చేయడం, మనీలాండరింగ్‌కు పాల్పడటం వంటి ఆరోపణలతో ప్రస్తుతం ఆయనపై సీబీఐ, ఈడీ దర్యాప్తు జరుపుతున్న సంగతి తెలిసిందే. ఆయన ఈ దర్యాప్తును తప్పించుకునేందుకు 2016 మార్చిలో లండన్ వెళ్ళిపోయారు. దీంతో ఆయనను భారతదేశానికి అప్పగించాలని భారత ప్రభుత్వం కోర్టును ఆశ్రయించింది. సుదీర్ఘ విచారణ అనంతరం సోమవారం ఆయనను భారతదేశానికి అప్పగించాలని కోర్టు ఆదేశించడంతో భారతదేశం దౌత్యపరమైన విజయం సాధించినట్లయింది.

మాల్యాను భారతదేశానికి అప్పగించాలని ఆదేశిస్తూ ఇచ్చిన తీర్పులో జడ్జి సంచలన వ్యాఖ్యలు చేశారు. మాల్యా ఐడీబీఐ బ్యాంకుకు తప్పుడు పత్రాలు సమర్పించారని జడ్జి పేర్కొన్నారు. వాస్తవాలను వక్రీకరించారన్నారు. ఈ తీర్పుపై మాల్యా అపీలు చేయడానికి అవకాశం ఉంది.

భారత ప్రభుత్వ అభ్యర్థనపై వెస్ట్‌మినిస్టర్ కోర్టు 2017 డిసెంబరు 4 నుంచి విచారణ జరుపుతోంది. క్రౌన్ ప్రాసిక్యూషన్ సర్వీస్ దర్యాప్తు చేసింది. మానవ హక్కులకు సంబంధించిన కారణాలను చూపుతూ మాల్యాను భారతదేశానికి అప్పగించేందుకు ఎటువంటి అడ్డంకులు తరువాయి 2లో..

## పింఛను పథకానికి
# ప్రభుత్వ సాయం పెంపు



దిల్లీ: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త.

జాతీయ పింఛను పథకానికి(నేషనల్ పెన్షన్ స్కీమ్) ప్రభుత్వ సహకారాన్ని పెంచుతూ కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం అందించే సహకారాన్ని 14శాతానికి పెంచుతున్నట్లు జైట్లీ వెల్లడించారు. అలాగే పదవీ విరమణ సమయంలో విత్‌డ్రా చేసుకునే పింఛను డబ్బుకు ఎలాంటి పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. దీనిపై గత వారం కేంద్ర క్యాబినెట్ సమావేశంలో చర్చ జరిగింది. ప్రస్తుతం పింఛను పథకానికి కేంద్రం పది శాతం అందిస్తోంది. కాగా మరో 4శాతం పెంచి దాన్ని ఇప్పుడు 14శాతంగా మార్చింది.

ఈరోజు దిల్లీలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన జైట్లీ ఈ నిర్ణయాలను ప్రకటించారు. ఉద్యోగులకు లాభం చేకూరడం కోసం తాము ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఎన్‌పీఎస్‌లో ప్రస్తుతం ఉద్యోగులు 60శాతం డబ్బు విత్‌డ్రా తరువాయి 2లో..

## ఓట్ల లెక్కింపునకు
# సర్వం సిద్ధం

వార్త 8లో..






# పేదవాడి సొంతింటి కలను నెరవేర్చిన ఘనత చంద్రబాబుదే

## గృహ నిర్మాణదారులందరికీ డ్రా పద్ధతిలో గృహాలను మంజూరు చేసిన ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాదిగా పక్కా గృహాలు నిర్మించి పేదవానికి పంపిణీ చేసే ఘనత చంద్రబాబుకే దక్కుతుందని, జీవియంసి కమీషనర్ హరినారాయణ్ అన్నారు. అనకాపల్లి పట్టణాన్ని ఎంతో సుందర వదనంగా తయారు చేసేందుకు , రోడ్లు, డ్రైనేజీ నిర్మాణానికి సుమారు 100 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసామన్నారు. అలాగే మెగా లేఅవుట్‌లో కూడా త్వరలో పక్కా సిసి రోడ్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామన్నారు. నిరుపేదలకు, గృహాలు నిర్మించి ఇవ్వడం, ఎంతో శుభ సూచకమన్నారు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో సత్యనారాయణపురం పంచాయితీ పరిధిలో మెగా లే అవుట్‌లో 79 బ్లాకులుగా ఒక్కొక్క బ్లాకుకు 32 గృహాలు చొప్పున 2,516 నిర్మించిన పక్కా గృహాలను సోమవారం లాటరీ పద్దతిలో గృహ లబ్ధిదారులకు పంపిణీ చేసారు. దీంతో ఆ ప్రాంగణ మంతా లబ్ధిదారులతో సందడిగా నెలకొంది. తెలుగుదేశం ఆవిర్భావం నుండి కూడు, గూడు, నీడ అన్నదే ధ్యేయంగా పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావు నాటినుండి నేడు చంద్రబాబు నాయుడు వరకు రాష్ట్రంలో పేద ప్రజలకు, ఎనలేని సేవలు చేస్తున్నారన్నారు. మెగా లే అవుట్‌కు అనకాపల్లి, ఆర్‌ఈసిఎస్ సంస్థ సౌజన్యంతో గృహ వినియోగదారులకు విద్యుత్ సౌకర్యం కల్పించడం, ఎంతో ఆనందదాయక మన్నారు. మంజూరైన గృహ వినియోగదారులందరూ గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన పట్టాలతో, కుటుంబాలతో సహా వారికి కేటాయించిన గృహాలను స్వాధీనం చేసుకునేందుకు తండోప తండాలుగా తరలి వచ్చారు. వచ్చిన వినియోగదారులందరికీ భోజన సౌకర్యాలు కల్పించారు. వినియోగదారులందరికీ వారికి కేటాయించిన గృహాలను చూపించేందుకు టీచర్లు, వీఆర్వోలు, గృహ నిర్మాణ అధికార్లు గృహాలను వినియోగదారులకు చూపించే సందడి నిమగ్నమై ఉన్నారు. తొలిత ఎమ్మెల్యే పీలా సత్యనారాయణ ఎన్‌టిఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు, కె.కె.వి.ఏ నారాయణరావు, డాక్టరు విష్ణుమూర్తి సత్యవతి, మళ్ల సురేంద్ర, ఆర్‌ఈసిఎస్ చైర్మన్ మలసాల రమణారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళి, నూకాంబిక దేవస్థాన మాజీ చైర్మన్ కొణతాల వెంకట్రావు, బిఎస్ఎంకె జోగినాయుడు, స్కౌట్స్ ప్రతినిధి కొణతాల రత్నకుమారి, ఆర్డీఓ సూర్యకళ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, గృహవినియోగదారులు , హౌసింగ్ అధికార్లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసంబద్ధ నిర్ణయాల వల్ల వాణిజ్యం పూర్తిగా దెబ్బతింది

## వైయస్సాఆర్ సి.పి రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.ప్రసాద్

విజయనగరం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అసంబద్ధ నిర్ణయాల వల్ల వాణిజ్యం పూర్తిగా దెబ్బతిన్నాదని వైయస్సాఆర్ సి.పి రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షులు కె.ప్రసాద్ ఆరోపించారు. సోమవారం ఇక్కడ జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిఎస్టీలో మార్పురానిదే పరిస్థితి చక్కబడదని అభిప్రాయ పడ్డారు. వైశ్య కార్పరేషన్ ఏర్పాటు చేసామని చెబుతున్న ప్రభుత్వ ఇప్పటికీ 30 కోట్లు కేటాయించి కనీసం వ్యాపారవేత్తలకు ఏవిధంగా ఉపయోగపడలేదని అన్నారు. నానటికి పన్నుల బాధతో, కార్పరేట్ విధానాలతో సామాన్య వ్యాపారస్థుడని నష్టపరుస్తున్నారని ఆరోపించారు. ఆన్‌లైన్ విధానం వల్ల కూడా రాష్ట్రంలో నష్టం వాటిల్లుతున్నాదని అన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఈ విదానాల్లో మార్పులు తెస్తారని ఆయన ఆదేశం మేరకు రాష్ట్రంలో అన్ని నియోజక వర్గాల్లో వ్యాపారుల పరిస్థితిని, సమస్యలను అధ్యయనం చేసేందుకు పర్యటిస్తున్నామని అన్నారు. పార్టీ ర్యా నేత మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యాపార కేంద్రం విజయనగరంలో వ్యాపారులు కుదేలు అయ్యారని, కార్పరేట్ సంస్థలకే చంద్రబాబు ఉపయోగపడతారని అన్నారు. వాణిజ్యరంగాన్ని బలోపేతం చేసేందుకు జనగ్ అన్న ఈ పర్యటన చేపట్టాలని ఆదేశించారని తెలిపారు. వారికి అండజబగా పార్టీ ఉంటుందని వ్యాపారస్తులకు భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పార్టీ ఉత్తరాధ్ర కన్వీనర్ కోలగట్ల వీరబధ్రస్వామి, వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తవిటిరాజు, జిల్లా నేత రాంపండు,మాజీ మంత్రివర్యులు, సీనియర్ నేత పి.సాంబ శివరాజు, సూర్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మద్యంపై నారీ ... సమర భేరి ...

- సంపూర్ణ మద్యపాన నిషేధానికై డిమాండ్ చేస్తున్న మహిళ సంఘాలు




సర్కిల్ ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగిన మహిళా సంఘాలు

చోడవరం : నివాస ప్రాంతాల్లో మద్యాన్ని నిషేదించాలని, మద్యం మహమ్మారిని సంపూర్ణంగా తొలగించాలంటూ మహిళా సంఘాలు పెద్ద ఎత్తున చోడవరం సర్కిల్ ఎక్సైజ్ కార్యాలయం వద్ద ధర్నా చేసారు. మహిళ సంఘం అధ్యక్షురాలు ద్రాక్షాయణి మాట్లాడుతూ గ్రామాల్లో మద్యం బెల్టు దుకాణాలు విచ్చలవిడిగా ఉండటంతో సామాన్యుల దగ్గర్నుండి, చిన్న పెద్ద తేడా లేకుండా మద్యానికి బానిసవుతున్నారన్నారు. మద్యం మత్తులో అభం శుభం తెలియని చిన్నారులు నేరాలకు పాల్పడుతున్నారని తెలియజేసారు. పేద, మధ్య తరగతి ప్రజలు, యువత మద్యానికి బానిసలవుతూ మహిళలపై తరచూ దాడులకు పాల్పడుతున్నారన్నారు. త్రాగడానికి గుక్కెడు నీళ్లు లేకపోయినా, ఉ మారుమూల ప్రాంతానికి వెళ్లినా మద్యం ఏరులై పారుతుందని తెలిపారు. మద్యాన్ని నియంత్రించాలని, గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలను అరికట్టాల్సిందిగా వారు డిమాండ్ చేస్తున్నారు. సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేయాల్సిందిగా కోరుతూ సర్కిల్ ఎక్సైజ్ అధికారులకు, తహశీల్దారుకు వారు వినతి పత్రం అందజేసారు. మద్యం మహమ్మారి వలన కలిగే దుష్పలితాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్సి కె.నాగమణి, గౌరి, పి.మాణిక్యం, జి.వరలక్ష్మి, ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

# నవ వధువు అనుమానాస్పద మృతి

## అత్తమామలే హత్య చేశారని బంధువులు ఫిర్యాదు



కంచరపాలెం : పెళ్లయ్యి రెండు నెలలు అవ్వకముందే ఆ నవవధువు కాళ్ల పారాణి ఆరి పోయింది. కులాలు వేరైనా పెద్దలు కుదిర్చిన పెళ్లి 2 నెలలు కాకముందే ఆ నవ వధువు చనిపోవడంతో ఆ ప్రాంతమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ మేరకు సోమవారం కంచర పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఈ సంఘటన విశాఖ ప్రాంత వాసులు ఒక్కసారిగా ఆలోచనల్లో మునగ సాగారు. ఇక్కడ బర్మాకాలనీ ఐటిఐ జంక్షన్ సిద్దార్ధ నగర్ వద్ద జరిగిన సంఘటనల్లో భాగంగా స్థానిక పోలీసులు సమాచారం మేరకు బె వర కనక మహాలక్ష్మి (24) స్థానికంగా రామ చంద్రనగర్ అక్కయ్య పాలెంలో తన అన్న దమ్ములతో కలిసి నివాస ముంటుంది. వారి తల్లిదండ్రుల మధ్య వయసు లోనే చనిపోయారు. అయితే రెండు నెలల క్రితం పెద్దలు కూర్చిన సంబంధం మేరకు బర్మా కాలనీలో నివాసం ఉంటున్న చిన్న వెంకటేష్ బాబు తో వివాహము గత అక్టోబర్ 10 న రూ 2.25 లక్సలు మరియు 25000/- వేలు రూపాయలు ఆడపడుచు కట్నంగా మోటార్ సైకిల్ కొనుటకు 50000/- వేలు రూపాయలు ,21/2 తులాల బంగారం ఇచ్చి పెళ్లి చేశారు .అయితే పెళ్లయినప్పుడు నుండి అదనపు కట్నం కావాలని ఆయన భర్త మద్యం సేవించి రోజూ తనతో వాగ్వివాదం చేస్తూ చిత్ర హింసలు పెడుతూ కొడుతుండేవాడని ఆ అత్తమామలు పోరు ఎప్పటికప్పు డు తరచూ గొడవలు పడేవారని వాళ్ల బంధువులు తెలిపారు .అయితే గత రాత్రి 10 గంటలకు కనకమాలక్ష్మి చనిపోయిందని ఆమె బంధువులకు ఫోన్ చేసి చెప్పారని ఈ మేరకు వాళ్ల బంధువులు హుటాహుటిన సంఘటనా స్థలానికి వచ్చారని పోలీసులు తెలిపారు. అయితే ఈ హత్య ఏ విధంగా జరిగిందని ఆమె బంధువులు ఆమె అత్త మామలను అడుగగా ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఈ హత్యతో మాకు ఏదైనా సంబంధం లేద ని వెంకటేష్ తల్లిదండ్రులు పేర్కొన్నారు.

అయితే సంఘటనా స్థలానికి చేరుకున్న కంచరపాలెం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు అయితే ఈ హత్యకు కారణమైన వెంకటేశ్ తల్లిదండ్రులను వెంకటేశ్ ని కఠినంగా శిక్షించాలని కనకమహా మాలక్ష్మి బంధువులు పేర్కొన్నారు .ఈ మేరకు ఈ కేసును ఏసీపీ లంక అర్జున్ పర్యవేక్షణలో సిఐ తిరుపతిరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# సిఎం సభపై సమావేశం



భీమునిపట్నం : విశాఖపట్నం ప్రభుత్వ అతిథి గృహంలో ఈ నెల 13వ తేదీన తగరపువలసలో జరుగనున్న ముఖ్యమంత్రి సభకు ఏర్పాట్లు కోసం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ విజయ్ బాబు, లాలం భాస్కరరావు , డి.ఆర్.డి.ఏ. పిడి. సత్య సాయి శ్రీనివాస్ , భీమిలి నియోజకవర్గ ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, జిల్లా ముఖ్య అధికారులు, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చిక్కాల .విజయ్ బాబు, డి.యల్.డి.ఏ చైర్మన్ గాడు వెంకటప్పడు , ఎ.యం.సి చైర్మన్ కోరాడ నాగభూషణరావు, నియోజకవర్గ ముఖ్య నాయకులు., జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి, భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షుడు గంటానూకరాజు, టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను పరిష్కరించే దిశగా చర్యలు

## ఎస్‌సిఎస్‌టి సెల్ డిఎస్పీ టి.త్రినాధ్



విజయనగరం: జిల్లా పోలీసు కార్యలయంలో సోమవారం జిల్లా ఎస్సీఎస్టీ సెల్ డిఎస్పీ టి.త్రినాద్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి ఈ వ్యధ విభాగానికి 15 ఫిర్యాదులు అందాయి వెంటనే ఫిర్యాదుదారులతో మాట్లాడి వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో సంప్ర దించి వెంటనే పరిష్కార దిశగా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సిఐ జి.రామకృష్ణ పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ అయ్యప్పస్వామి దేవాలయ వార్షికోత్సవం

భీమునిపట్నం : స్థానిక సాగరతీరంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ అయ్యప్పస్వామి దేవాలయం 24 వవార్షికోత్సవం సంద ర్భంగా ఉదయం ఐదు గంటల నుండి గురు స్వామి బి.బాలసుబ్రమణ్యం స్వామి వారికి పంచగంగ, పంచామృత, పలోదిక,,నారికేళ జల సుగంధ ద్రవ్యములు , పుష్పాలతో, అభిషేకాలు, వైభవంగా నిర్వహించారు. ఆరు నుండి ఏడు వరకు భక్తుల స్వహస్తాలతో పంచలోహ విగ్రహాలకు నెయ్యి అభిషేకాలు చేశారు. మధ్యాహ్నం సుమారు నాలుగు వందల మందికి స్వాములకు భవానిలకి అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వ హిం చారు. ఈ కార్యక్రమంలో భీమిలి వీరాంజనేయ అయ్యప్ప స్వామి సేవా సంఘం సభ్యులు పెంటపల్లి యోగి, వేణు,నాయుడు,కదిరి జగన్నాదం పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## పించను పథకానికి ప్రభుత్వ సాయం పెంపు

చేసుకోవచ్చు. పదవీ విరమణ సమయంలో విత్ డ్రా చేసుకునే డబ్బుకు పన్ను మినహాయింపు ఇస్తున్నామని, ఇది అన్ని వర్గాల ఉద్యోగులకు వర్తిస్తుందని వెల్లడించారు. ఇప్పుడు ప్రభుత్వం ప్రకటించి అదనపు సాయం కారణంగా కేంద్ర ప్రభుత్వ ఖజానాకు 2019-20 ఆర్థిక సంవత్సరంలో అదనంగా రూ.2,840కోట్ల భారం పడనుందని జైట్లీ తెలిపారు.

## విజయ్ మాల్యాను భారతదేశానికి అప్పగించండి : లండన్ కోర్టు

లేవని ఈ దర్యాప్తు నివేదిక వెల్లడించింది. కింగ్‌ఫిషర్ ఎయిర్‌లైన్స్ చతికిలబడటం అనివార్యమని మాల్యాకు ముందే తెలుసునని, బ్యాంకు రుణాలను తిరిగి చెల్లించాలనే ఉద్దేశం ఆయనకు ఎప్పుడూ లేదని పేర్కొంది.

# ఈ రోజును గుర్తుంచుకుంటా



రతన్ టాటా మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాలు పరిశోధనలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఏయూకు టాటా గ్రూప్ ఏం చేయగలదనే విషయాన్ని తాము పరిశీలిస్తామని, సంయుక్త పరిశోధనలకు సంబంధించిన అంశాన్నీ పరిశీలిస్తామని తెలిపారు. గొప్ప విశ్వవిద్యాలయంతో కలిసి పనిచేయడంపైనా తాము చర్చిస్తామన్నారు. విశాఖ ఎంత డైనమిక్ నగరమో ఇప్పటివరకు తాను తెలుసుకోలేదని, దేశంలోనే పరిశుభ్రమైన నగరంగా ఉందని అన్నారు. ఏయూ చూపించిన గౌరవానికి ధన్యవాదాలు తెలిపారు. తాను ఉన్నంత వరకు ఏయూను సందర్శించిన ఈ రోజును గుర్తుంచుకుంటానని ఆయన వ్యాఖ్యానించారు. ఏయూను ప్రపంచ శ్రేణి వర్సిటీగా మార్చేందుకు కృషి చేస్తామని మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. రతన్ టాటా సందర్శనకు గుర్తుగా ఏటా ఉత్తమ విద్యార్థులకు పతకాలు అందిస్తామని అన్నారు.

జీఎంఆర్ అధినేత గ్రంధి మల్లికార్జునరావు, ఏయూ వీసీ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





# గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్ట్



రావులపాలెం : రాష్ట్రంలో అక్రమ గంజాయి రవాణా కేసులు అదుపు చేసేందుకు జిల్లా ఎస్‌పి విశాల్ గున్ని ఉక్కుపాదం మోపారని సిఐ బొక్కా పెద్దిరాజు అన్నారు. సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సిఐ బొక్కా పెద్దిరాజు ఆధ్వర్యంలో ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భముగా

సిఐ మాట్లాడుతూ ఎస్‌పి విశాల్ గున్ని పర్యవేక్షణలో, డిఎస్‌పి ఎవిఎల్ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో తమకు రాబడిన ముందస్తు సమాచారంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద తనిఖీలు చేస్తున్నామని, ఇదే క్రమంలో హుందయ్ వెర్నా ఎపి09బిఎఫ్4265 నెంబరు గల కారు కాలేజి వద్ద గల బ్రిడ్జి సిమ్మెంటురైలింగ్ ఢీకొని వెనుభాగము డేమేజ్ అవడంతో అదేకారులో 18 వేల రూపాయల నగదు, రూ.6,40,000 విలువ చేయు 36 ప్యాకెట్లు అనగా 72 కేజీల గంజాయి అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించామన్నారు. అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా కర్నాటక రాష్ట్రం, బీదర్ జిల్లా, బాల్కి మండలానికి చెందిన సంజీవ్ చంద్రకాంత్ చౌహాన్, దండే కల్లప్పలను అరెస్టు చేసామన్నారు. వీరిని కొత్తపేట జ్యూడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పర్చనున్నట్లు సిఐ బొక్కా పెద్దిరాజు తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాన్ని పరిశీలించిన కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం: రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు డిశంబరు 13 న భీమిలి నియోజకవర్గం చిట్టివలసలో కార్యక్రమాలలో పాల్గొంటున్నందున సభా వేదికను సోమవారం జివియంసి కమిషనర్ హరినారాయణన్ పరిశిలించారు. ఈ సందర్భంగా సమావేశమ నిర్వహించే మైదానం, పార్కింగ్ ప్రదేశం మెయిన్ రోడ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. ముఖ్యంత్రి పర్యటన ఏర్పాట్లలో ఎటువంటి లోపం లేకుండా మైదానం, మైదానం పరిసరాలలో పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారిపై ఎటువంటి చెత్త-చిత్తు కాగితాలు లేకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం వాహనాల పార్కింగ్ స్థలాన్ని పరిశీలించి పార్కింగ్‌కు అనువుగా రూపొందించాలని పేర్కొన్నారు. తదుపరి తగరపువలస మెయిన్ రోడ్ ఘణవ్యర్థాల నిర్వహణ కేంద్రం రోడ్‌లను పరిశీలించారు. పర్యటనలో యస్.ఇ మరియన్న , జోనల్ కమిషనర్ దుర్గాప్రసాద్, ఇ.ఇ రాంమ్మోహన్, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత శ్లోకాల పోటీల్లో వివేకానంద విద్యార్థికి జిల్లా ప్రథమ బహుమతి

విశాఖపట్నం: విశ్వహిందూ పరిషత్ రాజమండ్రి జిల్లా వారి ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి భగవద్గీత శ్లోకాల పోటీల్లో జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద పాఠశాల విద్యార్థి జి.తేజశ్రీకి ద్వితీయ స్థాయిలో జిల్లా ప్రథమ బహుమతి లభించిందని వివేకానంద విద్యా సంస్థల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ తెలిపారు.

ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఇలాంటి పోటీల్లో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా తేజశ్రీకి అభినందనలు తెలియజేశారు.

## వైసిపి నవరత్నాలు-ప్రతి ఇంటా వెలుగులు

### శ్రీనివాస్ వంశీక్రిష్ణ



విశాఖపట్నం: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టే నవరత్నాలు కార్యక్రమాలతో ప్రతి ఇంటిలో వెలుగులు ప్రసరిస్తాయని వైఎస్ఆర్‌సిపి తూర్పు సమన్వయకర్త శ్రీనివాస్ వంశీక్రిష్ణ అన్నారు. ఆదివారం 1వ వార్డు ధారపాలెం నుంచి గడప గడపకు నవరత్నాలు కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళు తూ నవరత్నాలు పథకాలు ప్రత్యేకతలు, వీటిని ప్రవేశ పెట్టడం వలన ప్రజలకు కలిగే లబ్ధిని ఆయన తెలియజేశారు. అభివృద్ధికి దూంరంగా ఉన్న ప్రజలను అభివృద్ధిలో భాగస్వాములను చేసే దిశగా ఈ నవరత్నాలు పథకాలు నిలుస్తాయన్నారు. స్థానిక ప్రజలు తనను, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, వై.ఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. రావాలి జగన్...కావాలి జగన్...అంటూ ప్రజల్లోనికి నవరత్నాలు పథకాలను వివరించారు. ప్రతీ ఇంటికి నవరత్నాలులో భాగంగా ప్రవేశపెడుతున్న పింఛన్ల పెంపు, పేదలందరికీ ఇల్లు, వైఎస్ఆర్ ఆసరా, వైఎస్ఆర్ చేయూత, అమ్మ ఒడి, జలయజ్ఞం, మధ్యపాన నిషేధం, ఆరోగ్య శ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాలు పట్టణ ప్రజలకు ప్రత్యక్షంగా మేలు చేస్తాయని తెలియజేశారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలనే లక్ష్యంతో వై.ఎస్ జగన్ మోహన రెడ్డి పనిచేస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పక్షాల నిలవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక బూత్ కమిటి నాయకులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఆరోగ్యమే వైసిపీ ద్యేయం



విశాఖపట్నం : ఆరోగ్యమే మహాభాగ్యం అనే పదానికి పూర్తి అర్థం వచ్చే విధంగా జననేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టడం జరిగిందని విశాఖ పార్లిమెంటరీ సమన్వయ కర్త యం.వి.వి సత్యనారాయణ తెలియజేశారు. సోమవారం దక్షిణ నియోజకవర్గంలో 27వ వార్డ్ భీమ్ నగర్, అల్లిపురంలో ఉచితంగా కంటి సంబందిత ఉచిత వ్యైద శిభిరాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యకమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎం.వి.వి. మాట్లాడుతూ 1000 రూపాయలు దాటితే వైద్యానికి ఆరోగ్య శ్రీ వర్తించే విధంగా రూపొందించారన్నారు. దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులకు పదివేల రూపాయలు పెన్షన్ ఇచ్చే విధంగా చట్టాన్ని తీసుకొని వస్తారు, ఆంధ్రప్రదేశ్ లో ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు భారతదేశంలో ఏ రాష్ట్రంలోనైనా వైద్య సేవలు అందించే విధంగా ఆరోగ్యశ్రీని రూపొందించారని, ఎం.వి.వి. తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త డా. పైడి వెంకటరమణమూర్తి, 27వ వార్డు అధ్యక్షుడు బత్తిన నాగారాజు, సనపల రవీంద్రభారత్ మరియు స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



*రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం సౌత్ నియోజకవర్గం 28వార్డ్ మిరపకాయల వీధి, వార్డ్ ప్రెసిడెంట్ గోపి గారు ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా వచ్చిన సమన్వయకర్త డాక్టర్.పీవీ.రమణమూర్తి గడప గడపకు వెళ్లి నవరత్నాలు వలనా వచ్చే ఉపయోగలగురించి ప్రజలకు వివరించారు.*

## పెదపాడులో ఎమ్మెల్యే పంచకర్ల



అచ్యుతాపురం :మండలంలో పెదపాడు గ్రామంలో గ్రామదర్శిని గ్రామవికాసంలో యలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు సోమవారం పర్యటించారు .పంచకర్ల పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు .ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమేష్ కుమార్ ,జడ్పీటీసీ జనపరెడ్డి శ్రీనివాసరావు ,టిడిపి అద్యక్షులు జనపరెడ్డి నరసింగరావు ,మాజీ సర్పంచ్ పీలా తులసీరామ్ ,టిడిపి నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు .

## ప్రపంచదేశాలకు ఆదర్శనీయం ఆంధ్రాయూనివర్శిటీ

### సైకాలజీ విభాగంలో ఘనంగా పూర్వ విద్యార్థుల సంబరాలు



విశాఖపట్నం : ప్రపంచదేశాలకు ఆంధ్రా యూనివర్శిటీ ఆదర్శనీయంగా నిలిచిందని, ఎ.యు. విద్యార్థి లేని దేశమే లేదని పలువురు ప్రముఖులు కొనియాడారు. ఆంధ్రావిశ్వకళా పరిషత్ పూర్వవిద్యార్థుల సమ్మేళనం సందర్భంగా సోమవారం ఇక్కడ సైకాలజీ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రొఫెసర్లు అశోక్, నిర్మల, హనుమంతురావు, శ్యామ్, ప్రస్తుత ఎ.యు. అకడమిక్ డీన్ ఆచార్య ఎమ్.వి.ఆర్. రాజు, సైకాలజీ విభాగం ప్రొఫెసర్ ఆనందలరావులతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఆంధ్రాయూనివర్శిటీలో చదువుకోవడం గొప్ప అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఎంతోమంది మేధావులను దేశానికి అందించిన ఘనత ఒక్క ఎ.యు.కే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ఆధ్యాపకులు, విశ్రాంత ప్రొఫెసర్లు, ప్రొఫెసర్లు, పూర్వ, ప్రస్తుత విద్యార్థులు తమ అనుభవాలను ప్రస్తుత స్థితిగతులను కులంకుశంగా వివరించారు. తదుపరి విద్యార్థులతో వారు గడిపిన రోజుల్లో మధురానుభుతులను ఒకరిఒకరు పంచుకున్నారు. 1974 నుంచి నేటివరకు కూడా విద్యాభ్యాసం సాగిన తీరు, విద్యార్థుల క్రమశిక్షణ తదితర అంశాలను తెలియజేశారు. తదుపరి సైకాలజీ విభాగం తొలి ఏడాది విద్యార్థులు ఏర్పాటుచేసిన సాంస్కృతిక సంబరాల్లో పలువురు పాల్గొని సందడి చేశారు. కొందరు ఆటపాటలు, మరికొందరు డ్యాన్సులతో మైమరిపించారు. సమ్మేళానికి హాజరైన అతిధులను సైకాలజీ విభాగం విద్యార్థి, వైజాగ్ జర్నలిస్టల ఫోరమ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు స్వాగతించారు.

## వివేకానందలో మానవ హక్కుల పరిరక్షణ దినోత్సవం



విశాఖపట్నం : స్థానిక శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలలో సోమవారం మానవ హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యా సంస్థల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యునైటెడ్ నేషన్స్ - జనరల్ అసెంబ్లీ మొట్టమొదటి సారిగా డిసెంబరు 10, 1948న మానవ హక్కుల పరిరక్షణకు శ్రీకారం చుట్టిందని ఇది ప్రతీ సంవత్సరం అధికారికంగా జరుపుకోవాలని నిర్ణయించిందన్నారు. ఈ రోజు సాధారణంగా ప్రతీచోట జరిగే రాజకీయ సమావేశాలు సాంస్కృతిక కార్యక్రమాల్లో మానవ హక్కుల ఉల్లంఘన కాకుండా చూసే బాధ్యత ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నేడు పేదరికం, ప్రపంచంలో మానవాళి మానవ హక్కులకు సవాల్‌గా ఉంటుందని, పేదరికం పరిష్కారం మానవాళి జీవితాల్లో శాపంగా పరిగనించే అంశాలను పరిష్కరించడానికి ఒక మంచి అవకాశమన్నారు. ఈ మానవ హక్కుల పరిరక్షణ ద్వారా సాధ్యమవుతుందని, ఈ రోజు సాంప్రదాయబద్ధంగా మానవ హక్కుల రంగంలో విశేషకృషి చేసిన వారికి యునైటెడ్ నేషన్స్ బహుమతి, మరియు నోబెల్ శాంతి బహుమతి కూడా ఇస్తారని తెలిపారు. అనంతరం చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో మండల స్థాయిలో ప్రతిభను చాటిన వివేకానంద విద్యార్థులను అభినందించారు.

## పరవాడ పిహెచ్‌సిలో రోగులుకు పండ్లు పంపిణి



పరవాడ:పరవాడ మాజీ శాసనసభ్యులు దివంగతనేత పైలఅవ్పలనాయుడు (నాయుడుబాబు) పద్నాలుగో వర్ధంతి సందర్భంగా పరవాడ ప్రాదమిక అరోగ్యకేంద్రములో గల రోగులుకు పండ్లు,రోట్టెలు పంపిణీచేసారు. ఈ కార్య క్రమంలో వైసిపి సినియర్ నాయకు లు బండారు రామారావు, పైల అప్పల నాయుడు, వైసిపియూత్ అద్యక్షులు పెదిశెట్టిశేఖర్ , గెడ్డంఉమ ,పైలనరేష్ ,డెక్కశ్రీను తథితర్లు పోల్గోన్నారు.

## విపత్తులను ఎదుర్కొనడంలో దేశంలోనే అత్యుత్తమ యంత్రాంగం

### రాష్ట్ర విపత్తుల శాఖ మేనేజింగ్ డైరక్టర్ వి.ప్రసన్న వెంకటేష్



విశాఖపట్నం: విపత్తులను ఎదుర్కొవడంలో, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంలో ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే అత్యుత్తమ యంత్రాంగాన్ని రూపొందిస్తున్నామని ఇందుకు గాను వివిధ దేశాల సాంకేతిక నిపుణులతో కలిసి పనిచేయడానికి సిద్దంగా ఉన్నామని రాష్ట్ర విపత్తుల శాక మేనేజింగ్ డైరక్టర్ వి.ప్రసన్న వెంకటేష్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం, యూనివర్సిటీ ఆఫ్ టోక్యో సంయుక్తంగా సోమవారం తేది: 10-12-2018న నిర్వహించిన 'డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ మిటిగేషన్' అంతర్జాతీయ వర్క్‌షాప్ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.

రాయలసీమ జిల్లాల్లోని కరువు ప్రాంతాలను, రాష్ట్రంలోని తీర ప్రాంత జిల్లాలను వేరువేరుగా సమిక్షిస్తున్నామని ఆయన తెలిపారు. హుద్‌హుద్, తిత్లీ వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి పాఠాలను నేర్చుకుంటూ విపత్తుల నిర్వహణలో సమర్థవంతంగా ఎదుగుతున్నామన్నారు. విసత్తుల అనంతరం జరిగే నష్టాన్ని ఖచ్చితంగా అంచనా వేసి నివేదికలు రూపొందించడానికి డ్రోన్ కార్పోరేషన్ సహకారం తీసుకోనున్నామని ఆయన వెల్లడించారు. ప్రకృతి వైపరీత్యాలపై అద్యయనానికి రాష్ట్రంలో ఇంకుబేషన్ సెంటర్‌ల ద్వారా పరిశోధకులను ప్రొత్సహించనున్నట్లు ఆయన తెలిపారు. విపత్తుల నిర్వహణలో యువతకు శిక్షణ ఇచ్చి అవసరమైన సమయంలో వారి సేవలను ఉపయోగించుకోవడానికి, కమ్యూనిటీ బేస్‌డ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌ను రాష్ట్రంలో అమలు జరిపే ఉద్దేశ్యంలో ఉన్నట్లు వెల్లడించారు. భవంతులు, భారీ ఆనకట్టలు, వంతెనల నిర్మాణంలో ఇతర దేశాలలో మాదిరి 'బిల్డింగ్ కోడ్' తప్పనిసరిగా అనుసరించగలిగేతే పలు ప్రమాదాలను అరికట్ట వచ్చునని అభిప్రాయపడ్డారు.

వర్క్‌షాప్‌నకు అద్యక్షత వహించిన గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు మాట్లాడుతూ విపత్తుల నిర్వహన వివిధ విభాగాల మద్య సమన్వయంతో జరగాలన్నారు.గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిపుణులతో ప్రత్యేకంగా విపత్తుల నిర్వహణపై ఎమ్.టెక్ కోర్సు నిర్వహిస్తున్నామన్నారు. మానవ కార్యకలాపాల కారణంగా ప్రకృతి కంటే మానవ మనగడకే ప్రమాదమని గుర్తించాలన్నారు.

ప్రయోగశాలలో 'సునామి సృష్టి'


సూపర్ కంప్యూటర్ సహయంతో టోక్యోయూనివర్సిటీలోని తమ ప్రయోగశాలలో ఊహజనిత సునామిని సృష్టించి' దాని ప్రభావం ఎలా ఉంటుంది, దానిని ఎలా ఎదుర్కొవాలి అనే అంశాలను విజయవంతంగా పరిశీలించామని అక్కడి డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సెంటర్ వ్యవస్థాపకులలో ఒకరైన డాక్టర్ ఎమ్.నుమడ తెలిపారు. వర్క్‌షాప్‌లో ట్రైనింగ్ గౌరవ అతిథిగా పాల్గొన్న ఆయన తమ రూపొందించిన డిజాస్టర్ రెస్పాన్స్ సిమ్యూలేషన్ 'త్వరలో అంతర్జాతీయంగా విపత్తుల నిర్వహణకు ఉపయోగ పడేందుకు స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోసీజన్ (ఎస్ఓపి) గా మార్చ నున్నట్లు తెలిపారు.

దీనికి వివిధ ప్రాంతాలలో సంభవించిన విపత్తులు, వాటి ప్రభావం వంటివి ఆధారంగా తీసుకున్నామని వెల్లడించారు

కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్ పాల్గొని సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో జరుగుతున్న ఆధ్యాయనాలను వివరించారు. వర్క్‌షాప్ కన్వీనర్ ప్రొఫెసర్ కె.వి.రమేష్ కార్యక్రమ ఉద్దేశ్యాలను వివరించారు. జపాన్, బంగ్లాదేశ్, నేపాల్‌ల నుంచి హజరైనా నిపుణులు తమ దేశాలలో విపత్తులను ఎదుర్కొనడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. వర్క్‌షాప్‌నుకు గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, వివిధ ప్రభుత్వ, ప్రవేటు రంగ సంస్థల అధికారులు,సివిల్ ఇంజనీరింగ్ పరిశోధకలు హజరయ్యారు.

## బోగస్ ఓట్లపై దృష్టి పెట్టండి

– రెవిన్యూ అధికారులతో సమావేశమైన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పుష్పమణి



చోడవరం : బోగస్ ఓట్లు, తప్పు ఒప్పులపై స్దానిక రెవిన్యూ అధికారులు దృష్టి పెట్టాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పుష్పమణి తెలిపారు. తహశీల్దారు కార్యాలయంలో సోమవారం అత్యవసరంగా ఆమె రెవిన్యూ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎస్.డి.సి. పుష్పమని మాట్లాడుతూ చనిపోయిన వారు, 80 సంవత్సరాలు పైబడిన వారు, డబుల్ ఎంట్రీ, ఇంటి నెంబరు లేని వారు అనుమానిత ఓట్లు సవరించాలన్నారు. సవరణలో ఎటువంటి లోటుపాట్లు ఉండరాదని అధికారులకు ఆదేశించారు. స్దానికంగా నివాసం లేకుండా లేనివార్ని గుర్తించాలన్నారు. బోగస్ ఓట్లపై అధికారులు పదేపదే పున: పరిశీలన చేయాలని తెలియజేసారు. ఎటువంటి ఒత్తిళ్లకు గురవ్వకుండా 18 సంవత్సరాలు, నిండి స్దానికంగా నివాసం ఉన్నవార్ని మాత్రమే ఓటర్లుగా గుర్తించాల్సిందిగా రెవిన్యూ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు కె.రవి, ఆర్.ఐ.లు భరత్, వీఆర్వోలు, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఒపెక్ సంక్షోభం

పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ (ఒపెక్) నుంచి వచ్చే నెల జనవరి నుంచి వైదొలుగుతున్నట్లు అరబ్ దేశం ఖతార్ ప్రకటించడంతో అరబ్బు ప్రాంతంలోని భౌగోళిక రాజకీయాలు ఏ మలుపు తిరుగుతాయోననే ఆందోళన వ్యక్తమవుతున్నది. ఇప్పటికే సౌదీ అరేబియా తదితర అమెరికా అనుకూల దేశాలు ఖతార్‌ను వెలివేశాయి. ఇప్పుడు ఖతార్ తనతోవ తాను చూసుకుంటున్నది. తమ దేశ అవసరాల ద ృష్ట్యా చమురు ఉత్పత్తిని పెంచేందుకే ఈ నిర్ణయం తీసుకున్నామని ఖతార్ చెబుతున్నది. కానీ ఖతార్ ఈ కఠిన నిర్ణయం వెనుక గత కొన్నాళ్ళుగా ఒపెక్ దేశాలపై పెత్తనం చేస్తున్న దేశాల వైఖరే కారణం. ముఖ్యంగా అమెరికా అండతో సౌదీ అరేబియా వ్యవహారణతో మిగతా దేశాలు విసిగి వేసారిపోతున్న తీరుకు ఇది అద్దం పడుతున్నది. కొన్నాళ్లుగా సౌదీ అరేబియా, ఖతార్ మధ్య తలెత్తిన విభేదాల కారణంగానే తాను ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని ఖతార్ ప్రకటించటంతో ఒపెక్ దేశాలపై పెత్తనం చేస్తున్న దేశాల తీరుకు హెచ్చరిక చేసినట్లయ్యింది. 1960 ప్రాంతంలో చమురు ఎగుమతి దేశాల కూటమిగా ఏర్పడిన నాటి నుంచీ ముడి చమురు ఉత్పత్తి, ఎగుమతులపై చిన్నపాటి విభేదాలున్నా, వాటి పరిష్కారం కోసమే ఒపెక్ ఉనికిలోకి వచ్చింది. ఆధునిక ప్రపంచాభివ ృద్ధిలో కీలక భూమిక పోషిస్తున్న చమురు ఉత్పత్తి దేశాల కూటమి ఏనాడూ ఇంతటి సంక్షోభానికి గురికాలేదు. యాభై ఎనిమిదేం డ్ల ఒపెక్ దేశాల కూటమి చరిత్రలో ఖతార్ తీసుకున్న నిర్ణయం ప్రపంచ వాణిజ్యంపై తీవ్ర ప్రభా వం వేస్తుందనటంలో సందేహం లేదు. ప్రపంచ ఆర్థిక గమనంలో ఒపెక్ చాలా శక్తివంతమైన కూటమి మాత్రమే కాదు, అంతకన్నా కీలకమైనది. ప్రపంచ చమురు ఉత్పత్తిలో 40 శాతం వాటా 15 ఒపెక్ దేశాల కూటమిదే. అం దులో కూడా సౌదీ అరేబియా అమెరికా అండ తో పెద్దన్న పాత్ర వహిస్తున్నది. ఒపెక్‌లో మూడో వంతు చమురు సౌదీ ఒక్కటే ఉత్పత్తి చేస్తున్నది. అయితే కాలక్రమంలో చమురు ఎగుమతులపై ఆధారపడిన దేశాలు తమ స్వీయ నియంత్రణ,ఒప్పందాల మేరకు నడుచుకుంటూ తమ అహార పదార్థాల అవసరాల ను తీర్చుకుంటున్నాయి. ఎప్పుడైతే చమురు ఉత్తత్తులపై కన్నేసి అమెరికా ఆధిపత్యం కోసం ప్రయత్నాలు ప్రారంభించిందో అరబ్బు దేశాలన్నీ అతలాకుతలం అయ్యాయి. పెట్రోలియం ఉత్పత్తులపై ఆధిపత్యం కోసం దేశదేశాలను చెరబట్టి, దేశాధ్యక్షులను కూల్చి అమెరికా ఆరని చిచ్చుపెట్టింది. అమెరికా గుత్త కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో ఆయిల్‌ను ఒక వస్తువుగా జూదమాడుతూ, స్పెక్యులేషన్ ద్వారా ఆయిల్ ధరలను పెంచటమే కాకుండా అన్నిదేశాల ఆర్థిక వ్యవస్థలను నియంత్రిస్తున్నయి. ఆహారం కోసం ఆయిల్ విధానంతో అరబ్బు దేశాలు అనుసరిస్తున్న ఆచరణాత్మక విధానాలకు తూట్లు పొడుస్తూ లాభాల వేటకు దేశాలను అమెరికా బలిచేస్తున్నది. అయినా అరబ్ దేశాలు ప్రపంచ దేశాల ఆకాంక్షలకు భిన్నంగా ఎప్పుడూ వ్యవహరించలేదు. ముఖ్యంగా అభివ ృద్ధి చెందుతున్న దేశాల అవసరాలకు సానుకూలంగానే అనేక సందర్భాల్లో స్పందించాయి. గతేడాది జరిగిన ఓ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ చమురు ధరల పెరుగుదలతో అభివ ృద్ధి చెందుతున్న దేశంగా భారత్ ఎదుర్కోబోయే సమస్యలను అరబ్ దేశాల ముందు ఉంచినప్పుడు ఆ దేశాలు సానుకూలంగానే స్పందించిన తీరు గమనార్హం. చమురు ఉత్పత్తులు పెంచటం అనేది పెట్రోలియం దిగుమతి చేసుకునే దేశాలకు మేలు చేసేదే. అయితే దీనికి అనుగుణంగా ఆయా దేశాల పాలకులు ప్రజానుకూలంగా చమురు ఉత్పత్తుల పెరుగుదలను వినియోగించుకొని ప్రజలకు ప్రయోజనం చేకూర్చిన పరిస్థితి లేదు. మరోవైపు ఈ పరిస్థితిని తమ ఆర్థిక వనరులు పెంచుకోవటానికి అవకాశంగా మార్చుకొని ప్రజలపై భారా న్ని మోపుతూనే ఉన్న తీరు గర్హనీయం. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గుతున్నా గత నాలుగేండ్లలో కేంద్ర ప్రభుత్వం 11 సార్లు ఎక్సైజ్ సుంకాన్ని సవరించింది. ధరల తగ్గుదల ఫలా న్ని వినియోగదారులకు బదిలీ చేయలేదు. మరోవైపు దేశంలో పెట్రోలియం ఉత్పత్తుల వినియో గం నానాటికీ పెరుగుతున్నది. ఆధునికాభివ ృద్ధి సాంతం చమురుపైనే ఆధారపడి ఉన్నదనేది జగద్విదితం. 2018 జనవరిలో దేశంలో చమురు గిరాకీ 10.3 శాతం పెరిగింది. ఏడాది క్రితం 1.53 కోట్ల టన్నులు ఉంటే, ఇప్పుడది 1.69 కోట్ల టన్నులకు చేరింది. జనజీవనం అంతా పెట్రోలి యం ఉత్పత్తుల చుట్టు తిరుగుతున్నది. ప్రస్తుత సానుకూల పరిస్థితిని భారత్ సద్వినియోగం చేసుకోవచ్చు. చైనా అదే పనిచేస్తున్నది. చవకగా లభిస్తున్న చమురును భారీ ఎత్తున దిగుమతి చేసుకొని వ్యూహాత్మకంగా నిల్వ చేసుకుంటున్నది. మంగళూరుల్లో నిల్వ కేంద్రాలు ఉన్నప్పటికీ వాటిని సద్వినియోగం చేసుకునే దిశలో మన పాలకులు ఆలోచిం చటం లేదు.

## శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి వారికి

# అష్టదళ పాద పద్మ పద్మారాధన సేవ



కంచరపాలెం : జీవీఎంసీ 41 వ వార్డు పరిధి పాత ఐటిఐ కూడలి వద్ద గల కంచరపాలెం కాయిత పైడియ్య కల్యాణ మండపంలో శ్రీ భూదేవి శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామివారికి అష్టదళ పాదపద్మారాధన సేవ మరియు సహస్రనామ తులసి అర్చన ఘనముగా జరిగింది. ఈ మేరకు ఉదయగిరి చంద్రశేఖర్ స్వామి చే సుందర వనంగా అద్భుతంగా తయారుచేసిన ప్రతిష్టించిన వెంకటేశ్వరస్వామి విగ్రహాన్ని చూచుటకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు .శ్రీ వేంకటేశ్వర స్వామివారి భక్తబృందం వారిచే ఈ కార్యక్రమం సందర్భంగా వేకువజాము నుండి స్వామివారికి విశేష అలంకారాలు పూజలు సహస్ర నామ తులసి అర్చన, విశేష హారతి మరియు స్వామివారికి ఏకాంత సేవ కార్యక్రమాలు శ్రీ సుదర్శనం సీతారామా చార్యులు (చోడవరం ) పర్యవేక్షణలో అంగరంగ వైభంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. తదనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన పాల్గొన్న కళాకారులను కమిటీ సభ్యులుగా ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయుడు గురు గోవింద, పోలారావు, వరలక్ష్మి దంపతులు వంశీ మరియు మహిళలు వెంకటేశ్వరస్వామి బృందం మరి మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జగన్ సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి

వైసిపి సమన్వయకర్త యు.వి రమణమూర్తిరాజు (కన్నబాబు)



అచ్యుతాపురం : వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయితేనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని వైసిపి యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు) అన్నారు. సోమవారం ఆయన రావలి జగన్ కావలి జగన్ కార్యక్రమంలో మండలంలో దోసూరు పంచాయితీ శివారు కొల్లిని వానిపాలెం ,గండి వాని పాలెం, గొల్లలపాలెం గ్రామాలలో పర్యటించారు .కన్నబాబురాజు నవరత్నాలు గురించి వివరిస్తూ కరపత్రాలను పంపిణి చెస్తూ జగన్ ను సీఎం చేయాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో వైసిపి యువ నాయకులు యు వి సుకుమార్ వర్మ (తేజ), నర్మాల కుమార్ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రీవెన్సులో తక్షణ చర్యలు



విజయనగరం: జిల్లాలో 34 మండలాలకు 24 అంబులెన్సులు ఉన్నాయని అందులో నాలుగు 108లు మరామ్మత్తులో ఉన్నాయని వాటికి బదులు మూడు అంబులెన్సులు మరామ్మత్తులు చే9స్తున్నామని ఆ మేరకు ప్రతిపాదనలు పంపించామని జిల్లి కలెక్టర్ హరిజవహర్‌లాల్ తెలిపారు. సోవవారం కలక్టరేట్ ఆవరణలో 108 అంబులెన్సును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్‌ఓ డా.కె.విజయలక్ష్మి, డిసిహెచ్ఎస్ డా.ఉషశ్రీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

**ట్రైసైకిళ్ళ పంపిణీ:** కలక్టరేట్ ఆవరణలో సోమవారం గుర్ల మండలం నివాసి ఎం.నారాయణప్పడు అనే విభిన్నప్రతిభావంతుడు ఇబ్బందితో నడుస్తుండగా గమనించిన జిల్లా కలెక్టర్ వారిని ఏ వినతి ఇవ్వాలని అడగ్గా అతను ట్రై సైకిల్ కోసం వచ్చానని తెలిపాడు. వెంటనే సంబంధిత ఏడిని పిలిచి ట్రైసైకిల్‌ను వెంటనే ఇచ్చారు. కలెక్టర్‌ను సన్మానించిన సర్పంచుల సంఘం :జిల్లా సర్పంచుల సంఘ్గతం ప్రతినిధులు జిల్లా కలెక్టర్‌ను ఘనంగా సన్మానించారు. గ్రీవెన్సు విభాగంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలక్టర్ మాట్లాడుతూ మీ అందరి సహకారంతో జిల్లాకు మూడు జాతీయ అవార్డులు వచ్చాయని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ జె.వెంకటరావు, జాతీయ లోకల్ గవర్నమెంటు చాంబర్ జాతీయ అధ్యక్షులు మామిడి అప్పలనాయుడు, జె.సి కె.వెంకటరమణారెడ్డి, జెసి-2 సీతారామారావు తదితరులు పాల్గొన్నారు.

# మౌళిక వసతులు కల్పించాలని వినతిపత్రం

భీమునిపట్నం : భీమిలిమండలం నిడిగట్టు గ్రామ పంచాయతీ, నేరెళ్ళవలస కాలనీలో నివాసుల తమకు మౌళిక వసతులు కల్పించాలని స్థానిక ఎమ్డీఓ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు విలేకరులతో మాట్లాడుతూ గత 40ఏళ్ళు గా ఇక్కడ నివాసం ఉంటున్నామని . అప్పటి నుంచి ఈ కాలనీలో ఎటువంటి పారిశుద్ధ్య పనులు, శానిటేషన్ కాలువలు సరిగా లేవని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో పనులు జరిగినట్లు పంచాయతీ లో జరగడం లేదని ఇక నయినా అదికారులు స్పందిచి మౌళిక వసతులు కల్పించాలని వారు కోరారు అనంతరం ఎమ్డీఓ హరిప్రసాద్, విస్తరణాధికారి కుమార్ లకు వినతిపత్రం అందజేశారు.

ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఉమా మహేశ్వర రావు, గురు నాయుడు, గోపి, విజయ్, ఎస్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### అప్పుడు-ఇప్పుడు

దేశం- ఎంతముందుకు పోతుందీ
ఒకసారి వెనుకకు చూస్తే;
కాలం-ఎంతవేగం పరుగులు తీస్తుంది
ఒకసారి ముందుకు చూస్తే;
డిగ్రీలు చదవాలంటే,
పట్టాలు పొందాలంటే;
దేశంలో ఏ మూలకోవెళ్ళి చదవాలి
పొయ్యి దగ్గర ఆకుమడిలా
కాలేజీలు వెలిసాయి ...॥దేశం॥
పొయ్యి మీదకు అన్నీ ఉన్నా!
పొయ్యి క్రిందకు కర్రలు లేకున్నా!
పస్తులుండవల్సిందే!
అవి-ఇవి లేకున్నా!
ఆడర్ ఇస్తే ఆహారపదార్థాలు
ఇంటికే వస్తున్నాయి ...॥దేశం॥
చచ్చే వారానికి -వార్త అందేది
ప్రాణం... పోగడ - మనష్యులు రాకడ
చిటికలోనే జరిగిపోతుంది ...॥దేశం॥
నీటి కోసం-ఏటికి
నిండు శూలాలు - దొంతే కూడలతో
పర్లాంగుల దూరం వెళ్లేది
పరుగులు తీస్తూ గంగమ్మ
ఇంటికి వస్తుంది ...॥దేశం॥
అమావాస్య-పౌర్ణమి
విడి-విడిగా కన్పించేవి
సౌర విద్యుత్ వచ్చి
పగలు-రాత్రి తేడా లేకుండా
వెలుగులు -జిలుగులు చేస్తుంది
...॥దేశం॥
లక్షా! కోటి మాట వినడమే తప్పా!
చూసేది లేదు
లక్షా! కోటి-డాలరు-మిలియన్స్
చూస్తున్నారు- గలా గలా ఆడిస్తున్నారు
...॥దేశం॥
నిన్న లేదు- మొన్న పెళ్లైనట్లుంది
అంత వేగంగాతేమిటి?
షష్టిపూర్తి ఏమిటి?
రిటర్నమెంట్ ఏమిటి?
ఏం అనుభవించానని--చ॥చా
...॥దేశం॥

రచన : ఎల్ సిద్ధూ
సెల్ నెం: 7702977293

# పంచాంగం

| మాసం : మార్గశిర; తిథి : చవితి సా.5.54; ఉత్తరాషాడ మ.12.06; సా.వ.4.31ల 6.17. | మంగళవారం 11-12-2018 |
|---|---|

**మేషం :** మంచి వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. ఖర్చులు మీ రాబడికి తగినట్లుగానే ఉంటాయి. చేతివృత్తుల వారికి అంతంతమాత్రంగానే ఉంటుంది. కోర్టు వ్యవహారాలు, ఆస్తి తగాదాలు కొత్తమలుపు తిరుగుతాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి సామాన్యం.

**వృషభం :** ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉమ్మడి వ్యాపారులకు ధన నష్టం కలిగే అవకాశం ఉంది. స్థిరచరాస్తుల విషయంలో జాగ్రత్త అవసరం. దంపతుల మధ్య అవగాహనా లోపం. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. లాటరీ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది.

**మిథునం :** బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. అనుకోని బకాయిలు వసూలవుతాయి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించండి.

**కర్కాటకం :** వృత్తి, ఉద్యోగాలందు ఉన్న వారికి ఆదాయం బాగుంటుంది. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి. మిత్రుల సహకారంతో కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. బాకీలు వసూలవుతాయి. సంఘంలో మీకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. కుటుంబానికి మనశ్శాంతి లభిస్తుంది.

**సింహం :** ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి. కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో లాభాలు పొందుతారు. పాత సమస్యలు మీకు అనుకూలించగలవు. టెక్నికల్, కంప్యూటర్, ఎలక్ట్రానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. నూతన పరిచయాలు ఏర్పడతాయి.

**కన్య :** వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం.

**తుల :** వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం.

**వృశ్చికం :** ఉద్యోగస్తులకు పై అధికారులవల్ల ఒత్తిడి, చికాకులు ఎక్కువవుతాయి. విద్యార్థుల ఆలోచనలు పక్కదారి పట్టేందుకు ఆస్కారం ఉంది. అనవసరపు వివాదాల్లో తలదూర్చి సమస్యలు తెచ్చుకోకండి. స్థిరాస్తికి సంబంధించిన చర్చలు సత్ఫలితాలను ఇవ్వగలవు. ప్రైవేటు సంస్థల్లోని వారికి శ్రమకు తగిన ప్రతిఫలం కానవస్తుంది.

**ధనుస్సు :** దంపతుల మధ్య చిన్న చిన్న అభిప్రాయబేధాలు తలెత్తుతాయి. అర్థాంతరంగా ఆపివేసిన పనులను పూర్తి చేస్తారు. ఆత్మీయుల నుంచి శుభాకాంక్షలు అందుకుంటారు. పీచు, నార, ఫోమ్, లెదర్ వ్యాపారస్తులకు మందకొడిగా ఉండును. మీ ఆంతరంగిక విషయాలను గోప్యంగా ఉంచటం మంచిది.


**మకరం :** రావలసిన ధనం అందటంతో తనఖా పెట్టిన వస్తువులు విడిపించుకుంటారు. ఎదుటివారు మీ మాటలను తప్పుగా అర్థం చేసుకుంటారు. గృహంలో ఒక శుభకార్యం చేయాలనే ఆలోచన స్ఫురిస్తుంది. పిల్లలు, ప్రియతములతో కలసి విందులు, వేడుకలలో పాల్గొంటారు. స్త్రీలకు గుర్తింపు, రాణింపు లభిస్తుంది.

**కుంభం :** స్త్రీలకు కాళ్ళు, తల, నరాలకు సంబంధించిన చికాకులు అధికం అవుతాయి. చిట్స్, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాల వారికి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవటం మంచిది. హామీలు, మధ్యవర్తిత్వాలకు దూరంగా ఉండటం మంచిది.

**మీనం :** సహోద్యోగులు, సన్నిహితులతో సమావేశం నిరాశాజనకంగా ముగుస్తుంది. సిమెంటు, ఇనుము, కలప వ్యాపారస్తులకు కలసిరాగలదు. స్త్రీలకు ఆరోగ్యంలో మెల కువ అవసరం. ఇప్పటిదాకా విరోధులుగా ఉన్న వ్యక్తులను సుము ఖం చేసుకోగలుగుతారు.

## సంకీర్తన

# ఈ పుష్కరిణిలో స్నానం చేస్తే చాలు!



కొలువైన పరమ పవిత్రమైన క్షేత్రాలలో 'గురువాయూర్' ఒకటి. దేవతల గురువైన బృహస్పతి .. వాయుదేవుడు కలిసి ఇక్కడ కృష్ణుడి మూర్తిని ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి ఈ పేరు వచ్చింది. ఇక్కడి 'రుద్ర తీర్థం' మహిమాన్వితమైనదిగా చెప్పబడు తోంది. ఈ తీర్థంలో స్నానం చేసినవారు వ్యాధుల నుంచి బయటపడతారనడానికి అనేక నిదర్శనాలు వున్నాయి.

తన తండ్రి 'పరీక్షిత్తు' మహారాజు 'తక్షకుడు' అనే పాము కాటు కారణంగా మరణించడంతో, ఆయన కుమారుడైన 'జనమేజయుడు' సర్పజాతి పట్ల ద్వేషంతో 'సర్పయాగం' చేశాడు. అలా అనేక సర్పాలను చంపిన పాప ఫలితంగా ఆయనకి 'కుష్టు వ్యాధి' సంక్రమించింది.


ఆ వ్యాధితో బాధపడుతోన్న ఆయనకి పరశురాముడు తారసపడతాడు.' 'గురువాయూర్'లోని 'రుద్ర తీర్థం'లో స్నానమాచరించమని చెబుతాడు. దాంతో ఆయన శ్రీకృష్ణుడిని ఆరాధిస్తూ అనునిత్యం ఆ తీర్థంలో స్నానమాచరిస్తూ వస్తాడు. ఫలితంగా కొంతకాలానికి అతని వ్యాధి పూర్తిగా తగ్గిపోతుంది. ఇలా ఈ తీర్థంలో స్నానమాచరించి వివిధ రకాల వ్యాధుల బారి నుంచి బయటపడినవాళ్లు ఎంతోమంది వున్నారని చరిత్ర చెబుతోంది.

## ఇక్కడి శిల్పకళ చూసి తీరవలసిందే!

ప్రాచీన క్షేత్రాలను దర్శించినప్పుడు అక్కడి శిల్పకళ అద్భుతమనిపిస్తుంది .. ఆశ్చర్యానందాలను కలిగిస్తుంది. అలా శిల్పకళతో సహా విలసిల్లే క్షేత్రాలలో ఒకటి చిత్తూరు జిల్లా 'సొంపాళ్యం'లో కనిపిస్తుంది. ఇక్కడ ఆవిర్భవించిన చెన్నకేశవస్వామికి విజయనగర రాజులు ఆలయాన్ని నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది.

సువిశాలమైన ప్రదేశంలో ఈ ఆలయం నిర్మించబడింది. పొడవైన ప్రాకారాలు .. మంటపాలు .. స్తంభాలు ఆలయ వైభవానికి అద్దం పడుతుంటాయి. గర్భాలయంలో చెన్నకేశవస్వామి .. ప్రత్యేక మందిరంలో లక్ష్మీదేవి పూజలు అందుకుంటూ వుంటారు. ఈ ఆలయంలో గోడలు .. స్తంభాలు .. మంటపాలు అన్నీకూడా అలనాటి శిల్పకళా వైభవాన్ని ఆవిష్కరిస్తుంటాయి.

పురాణ దృశ్యాలతో పాటు ప్రత్యేక శిల్పాలు ఔరా! అనిపించకమానవు. అమరశిల్పి జక్కన్న .. ఆయన శిష్య బృందం ఈ శిల్పాలను మలిచారని చెబుతారు. అందమైన ఆ శిల్పాలను వాళ్లు మలిచింది రాయితోనా .. మైనంతోనా అనే ఆశ్చర్యం కలిగేంతగా ఆ శిల్పకళ ఉంటుంది. స్వామివారి మహిమలతో పాటు .. అలనాటి శిల్పుల అద్భుతమైన శిల్పకళా చాతుర్యం కారణంగా, ఈ క్షేత్రం మరింత విశిష్టతను సంతరించుకుని కనిపిస్తుంది.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

FLAT FOR SALE
Chinamushidiwada Syamala Heights, Group House 2 BHK, 950 Sft, 4yrs Old, S/F Lift & Car Parking Available, No Broker, Immediate Sale.
CONT : 9885040790

## నెట్ బాల్ పోటీలను ప్రారంభించిన మంత్రి గంటా



భీమునిపట్నం : స్థానిక సెయింట్ ఆన్స్ హైస్కూల్ గ్రౌండ్ లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 64వ సి.ఎం. కప్ జాతీయ స్థాయి నెట్ బాల్ పోటీలను ఆదివారం గంటా శ్రీనివాస రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారత దేశం లో ఆంద్ర రాష్ట్ర క్రీడాకారుల కు కలిపిస్తున్న ప్రోత్సాహం మరే రాష్టంలో కలిపించడం లేదని అన్నారు. రాష్టంలో క్రీడాకారులకు 7101 ప్రతిబా అవార్డులు ఇచ్చిన ఘనతఈ రాష్ట నిదే అని అన్నారు ఈ అవార్డ్ తో పాటు ఇరవై వేలు నగదు ల్యాబ్ ట్యాబ్ ఇచ్చి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సాహిస్తోందని అన్నారు. ఈపోటీలలో పాల్గొన్న క్రీడా కారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అర్గ నైజింగ్ సెక్రెటరీ లలిత్ కుమార్ మాట్లాడడుతూ ఈ నెల 9 నుండి 11 వరకు జరిగే పోటిలలో రాష్ట్ర జట్టును జాతీయ స్థాయికి ఎంపిక చేస్తామని అన్నారు. ఈ క్రీడా పోటీలకు రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 350 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డిఇఓ లింగేశ్వరరెడ్డి, నియోజకవర్గ ఇన్ ఛార్జ్ సి.హెచ్. విజయ్ బాబు, డిఎల్ డి ఎ చైర్మన్ గాడు వెంకటప్పడు, ఎఎంసి చైర్మన్ కోరాడ నాగభూషణం,గిడ్డంగుల చైర్మన్ మణిశంకర్ నాయుడు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు కురిమిన లీలావతి,ఎంపిపి యరబాల కృష్ణవేణి అనీల్ ప్రసాద్, మాజీ చైర్పర్సన్ గాడు చిన్ని కుమారి లక్ష్మి,భీమిలి డివిజన్ టీడీపీ అధ్యక్షులు గంటానూకరాజు, కొక్కిరి అప్పన్న, ఈ కార్యక్రమం లో ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అద్యక్షులు హర్షవర్దన్ ప్రసాద్, ఒలంపిక్ అసోసియేషన్ జిల్లా అర్గ నైజింగ్ సెక్రెటరీ లలిత్ కుమార్, సెయింట్ ఆన్సఎయిడెడ్ పాటశాల కో ఆర్డినేటర్ సిస్టర్ దీపా,సిస్టర్ నోమి,వేలంగణి టిచర్, సిస్టర్ మరియా గ్రేస్, తదితరులు పాల్గొన్నారు.

## సన్‌స్కూల్‌లో రక్తదాన శిబిరం



భీమునిపట్నం : సన్ స్కూల్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ బీమిలి గ్రేటర్ మరియు బ్లిస్ వారి ఆద్వర్యంలో సన్ స్కూల్ ఆవరణలో రక్తదాన శిభిరం నిర్వహించారు. ఆదివారం ఉదయం 8 నుండి 12 వరకూ ఈ కార్యక్రమం లయన్స్ క్లబ్ బీమిలి గ్రేటర్ అద్యక్షులు కె.రామకృష్ణ అన్నారు. విశాఖ ఎ.ఎస్ రాజు బ్లడ్ బ్యాంక్ పర్యవేక్షణలో ఈ రక్తదాన శిబిరం జరిగినట్లు తెలిపారు. ఇప్పటికీ 16సార్లు ఈ కార్యక్రమం జరిగిందని ఇది 17వ సారి ఈరక్తదాన శిబిరం నిర్వహించామని తెలిపారు.దీని లో 83 మంది రక్తదానం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లయన్ కార్యదర్శి రామకోటి ,ట్రెజరర్ కృష్ణ శాస్త్రి, సన్ స్కూల్ డైరెక్టర్ కైతపల్లి.శ్రీనివాసరావు, పద్మావతి నాయుడు,కె. లక్ష్మి లావణ్య,,సూరిబాబు.పి.శ్రీను,సన్ స్కూల్ హెచ్.ఎం అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరికి మానవ హక్కులు ప్రాధమిక హక్కులని, మానవ హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత అని హ్యూమన్‌రైట్స్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు కుప్పిలి రామకృష్ణ పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా హెచ్ఆర్‌సి ఆధ్వర్యంలో హక్కుల ప్రజా చైతన్య యాత్ర విశాఖపట్నం బాజీ జంక్షన్ నుండి ప్రదర్శనగా మొదలైంది. ఈ కార్యక్రమంలో పి.శ్యాంసుందర్, మీసాల రవీంద్రకుమార్, కదిరి రాము, పూడిపెద్ది శర్మ తదితరులు పాల్గొన్నారు.

## జామియా మసీద్ కమిటి సమస్యను పరిష్కరిస్తా

భీమునిపట్నం : జామియా మసీద్ జమాత్,మరియు మత పెద్దలు ఆదివారం గంటా క్యాంపు కార్యాలయంలో మంత్రి వర్యులు గంటా శ్రీనివాసరావును కలసి వక్స్ బోర్డ్ అదికారులు సమావేశం నిర్వహించకుండా మసీద్ కమిటీ వేసారని అ కమిటీ రద్దు పరచి కొత్త కమిటీ నియమించాలని మంత్రి గంటా శ్రీనివాసరావుకు వినతిపత్రం అందజేసారు. మంత్రి గంటా శ్రీనివాస రావు మాట్లాడుతూ సమస్య గురించి వక్స్ బోర్డ్ అదికారులు తో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాని ఆయన అన్నారు. ఇందులో జామియా మసీద్ జమాత్, మరియు మత పెద్దలకు హాజరు అయ్యారు.

# నర్సీపట్నంలో అయ్యన్న క్రికెట్ చాంపియన్స్ లీగ్ ప్రారంభం

### -యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలి.

### - అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్, నర్సీపట్నం డిఎఫ్ఒ శేఖర్ బాబు



క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న విజయ్

నర్సీపట్నం : అయ్యన్న క్రికెట్ చాంపియన్స్ లీగ్ నర్సీపట్నంలో సోమవారం మంత్రి అయ్యన్న తనయుడు, అయ్యన్న యువసేన అధ్యక్షుడు చింతకాయల విజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చింతకాయల విజయ్ మాట్లాడుతూ అన్నపూర్ణ అక్షయపాత్ర సొసైటీ సమర్పణలో నర్సీపట్నం క్రికెట్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ మ్యాచ్‌లను ప్రారంభిస్తునటు తెలిపారు.ఈ టోర్నమెంట్ లో పాల్గొన్న 103 టీములు 42 రోజులు జరుగుతాయన్నారు. నర్సీ పట్నం నియోజకవర్గానికి సంబంధించి మండల హెడ్ క్వార్టర్‌లో ఆరు మండలాలకు సంబం ధించిన మ్యాచులు నిర్వహిస్తున్న తెలిపారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన విజేతలకు లక్ష రూపాయలు మొదటి బహుమతిగా, రెండవ బహుమతి గా 50000, మూడవ బహుమతిగా రూ.25000 అదే విధంగా మ్యాన్‌ఆఫ్‌దిసిరీస్‌గాను ఒక యమహా బైక్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ క్రికెట్ పార్లమెంటుకు అర్గనైజింగ్ కమిటీని కూడా నియమించడం జరిగిందన్నారు. ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న ప్రతి ఒక జట్టుకుకి క్రికెట్ కిట్ అందిస్తామని అన్నారు. ఫైనల్ చేరిన5 టిమ్‌లకు మ్యాచులకు ఫెడ్లైట్లు ఏర్పాటు చేయనున్నట్లు అన్నారు.



మాట్లాడుతున్న విజయ్


నర్సీపట్నం నియోజకవర్గంలోని యువతకి క్రీడల యందు ప్రోత్సాహం కనిపిస్తూ మొగ్గు చూపే విధంగా ఉండేందుకే ఈ పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ పోటీలు పార్టీలకు అతీతంగా కుల మతాలకతీతంగా నిర్వహిస్తున్నా మన్నారు. ప్రతి ఒక్కరు ఈ పోటీలకు హాజరై తమ ప్రతిభను కనబరిచి కోవాలని అన్నారు. యువత పక్కదారి పట్టకుండా, చెడు వ్యసనాలకు లోనవకుండా ఆటల యందు మొగ్గు చూపినట్లయినతే ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అవకాశాలు ఉంటాయన్నారు. నర్సీపట్నంలోని యువత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో స్పోర్ట్స్ కోటా ద్వారా ఉద్యోగాలు ఈ కార్యక్రమంలో ఎంపిపి సుకల రమణమ్మ, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు లాలం శ్రీరంగా స్వామి, టీడీపీ నాయకులు అధిక సంఖ్యలో కార్యకర్తలు, క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎదురించడానికి ప్రశ్నించడానికి పుట్టిన పార్టీయే జనసేన పార్టీ

### - ప్రజా సేవే జనసేన లక్ష్యం - బహిరంగ సభలో సీతారాం - ఐదువేల మందితో ర్యాలీ



అనకాపలి : ప్రజా సేవే లక్ష్యంగా జనసేన పార్టీ పనిచేస్తుందని, జనసేన పార్టీ విశాఖ జిల్లా కమిటీ సభ్యులు కొణతాల సీతారాం అన్నారు. పట్టణంలోని విజయరామరాజుపేట, ఎఎంసీ కోలనీలో ఆదివారం రాత్రి జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన సీతారాం మాట్లా డుతూ మంచి ఆశయాలతో పవన్ కళ్యాణ్ పార్టీస్థాపించడం జరిగిం దన్నారు. ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఎదురిం చడానికి, ప్రశ్నించడానికి పుట్టిన పార్టీ జనసేన అని సమాజసేవే లక్ష్యంగా బెదిరింపులకు దిగితే ఎదుర్కొనేందుకు ప్రతీ కార్యకర్త సిద్దంగా ఉండాలన్నారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడం కాయమన్నారు. తనకు సీటు ఇచ్చినా ఇవ్వకపోయినా జనసేన గెలుపుకు పనిచేస్తానని కార్యకర్తలు హర్షధ్వనాల మధ్య ప్రకటించారు. కష్టం, పేదరికం విలువ తెలిసిన వాడినని చెప్పారు. నాకు నాయకుడు, అధినాయకుడు పవన్ కళ్యాణేనని, అన్నారు. జూలై 3న అనకాపల్లి విచ్చేసి సుగర్ ఫ్యాక్టరీ మనుగడకు పవన్ కళ్యాణ్ కారణ మయ్యారని ఆయన హెచ్చరికతోనే ప్రస్తుతం ఫ్యాక్టరీ క్రషింగ్‌కు సిద్దమవుతుందన్నారు. అవినీతి దోపిడీపై పోరాటం పవన్‌కే సాధ్యమన్నారు. సమాజం మారాలన్నా పవన్ కళ్యాణ్ ఆశయాలకు ప్రతీ ఒక్కరూ మద్దతు తెలియజేయాలన్నారు. కానిస్టేబుల్ కొడుకుగా రాజకీయాలలోకి వచ్చిన పవన్ కళ్యాణ్‌కు అందరూ అండగా నిలవాలన్నారు. సినిమాలో నటిస్తే 70 కోట్ల వరకు ఆదాయం వస్తున్నా అన్నిటిని వదులుకుని ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. అనకాపల్లి శాసన సభ్యులు పీలా గోవిందసత్యనారాయణ 16వందల కోట్లతో అభివృద్ధి చేసారని, చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. దీనిపై దమ్ముంటే స్వేతపత్రం విడుదల చేయాలని సవాల్ చేసారు. 2019 ఎన్నికలలో వలస పక్షులను తరిమి కొట్టాలని, స్దానికులకే పట్టం కట్టాలని, పిలుపునిచ్చారు.ముందుగా పొలమాంబ గుడి వద్ద నుండి ఉన్న 5000 మంది కార్యకర్తలతో బారీ ప్రదర్శన నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. నినాదాలతో ప్రదర్శన అద్యంతం హోరెత్తింది. గజమాలతో సీతారాంను కార్యకర్తలు సత్క రించారు. అనంతరం పవర్ లిఫ్టింగ్, కరాటేలో విజయ రామరాజుపేట ప్రాంతానికి చెందిన, యువకులు పథకాలు సాదించడంతో వారిని సీతారాం అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజానాల శ్రీకాంత్, రాజనాల కుమారి, బండి నూకరాజు, బండి శాంతి, ముంబర్ బాయ్, మారిశెట్టి శ్రీనివాసరావు, జ్యోతిర్లగణేష్, గల్లా వినోద్, సురభి హరీష్, దాడి బుజ్జి, పరదేశినాయుడు, తోపాటు స్దానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఖలీలుల్లా షరీఫ్‌కు డాక్టరేట్ ప్రదానం



విజయనగరం : కామన్‌వెల్త్ ఓకేషనల్ యూనివర్శిటీ ఆదివారం రాత్రి జరిగిన ఇంటర్ నేషనల్ కాన్ఫరెన్సులో డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఈ సమావేశంలో థాయిలండ్‌కు చెందిన బనెయామింగ్ ఇంటర్ నేషనల్ కాలేజీ, డాక్టర్ ముహమ్మద్ ఫహీం, సైయిమ్ టెక్నాలజీ కాలేజీ డాక్టర్ ప్రసెర్ట్ సుక్సాస్కవిన్ తదితరుల చేతుల మీదుగా ఈ ప్రదానం అందుకున్నారు. గత 30 ఏళ్ళుగా అన్నార్తులను, అభాగ్యులను ఆదుకుంటూ వృద్ధాశ్రమం ద్వారా వృద్ధులకు, అనాధ ఆశ్రయం ద్వారా పిల్లలకు అనేక సేవలు చేశారు. నిరుపేదలకు విద్య, పెళ్లీడు వచ్చిన పేద కుటుంబాల్లో వివాహాలు జరిపించడమే కాకుండా విద్యార్థులకు స్కాలర్‌షిప్స్, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ప్రకృతి వైపరీత్యాల్లో బాధితులకు అండగా ఉంటూ హుదూద్‌లో 3 నెలలు అనేక గ్రామాల్లో పర్యటించి వారిని ఆదుకున్నారు. వారు చేస్తున్న సేవలకు గుర్తుగా ఇప్పటికే మధర్ థెరిసా, ఇందిరాగాంధీ, అబ్దుల్ కలాం అవార్డులతో పాటు అనేక అవార్డులు , రివార్డులు దక్కాయి. వివిధ దేశాల నుంచి ప్రశంసల వర్షం నిత్యం వెబ్‌సైట్‌ల ద్వారా అందుతుంటాయి. ఎవరినీ ఏదీ ఆశించకుండా స్వయం కృషితో వారు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలకు స్పందించి డాక్టరేట్‌ను ద్రానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి సూఫీ మహాత్మ అతావుల్లా షరీఫ్ షా తాజ్ ఖాదరీ బాబా వారి పేవాదృక్పదమే తనకు ఆదర్శమని వారి మాటే శిరోధార్యమని తెలిపారు. డాక్టర్ ఎం.డి.ఖలీలుల్లా షరీఫ్‌కు ఏ.టి.కె.సంస్థ ప్రధాన కార్యదర్శి ఎం.విజయ భాస్కర్ సంస్థ సభ్యులు డాక్టర్ శ్రీధర్, సంతోష్‌కుమార్, అడ్వకేటు ఎల్.రవీధ్రబాబు (రవిబాబు), నాగరాజు, నాగూర్ మీరా, ఎస్.కె.సిద్ధిక్, జుజూర్ ఖాదర్, పవన్, సంపత్ ఈశ్వర్ రాజుతదితరులు అభినందనలు తెలిపారు.

# ఇండియన్ డెంటల్ ఆసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షునిగా డాక్టర్ గోరంట్ల

విజయనగరం: ఇండియన్ డెంటల్ అసోసియేషన్ (ఐడిఎ) రాష్ట్ర అధ్యక్షునిగా విజయనగరంలో ని ప్రముఖ దంతవైద్యనిపుణులు డాక్టర్ గోరంట్ల సతీష్‌బాబు 2020వ సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం రాజమండ్రిలో ని జరిగిన ఐడిఎ సద స్సులో గోరంట్ల సతీష్‌బాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈయన గత 20 సంవత్సరాలుగా విజయనగరం పరిసర ప్రాంతాల ప్రజలకు దంతవైద్యసేవలందిస్తూ అందరి మన్ననలు పొందు తున్నారు.

ఐడిఎ విజయనగరం జిల్లా అధ్యక్షునిగా సేవలందించిన గోరంట్లకు తాజాగా రాష్ట్ర స్థాయి అధ్యక్షునిగా ఎన్నికవ్వటం పట్ల పలువురు దంతవైద్యనిపుణులు,ఇతర ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నేడు జంపమాంబ ఉత్సవమునకు భారీ ఏర్పాట్లు

యలమంచిలి : విశాఖ జిల్లా యలమంచిలి మున్సిపాలిటీ సోమలింగపాలెం గ్రామంలో మంగళవారం శ్రీశ్రీశ్రీ జంపమాంబ ఉత్సవమునకు భారీ ఏర్పాట్లు ఉత్సవ కమిటీ వారు వేంచేసయున్నారు. ఈ గ్రామదేవత పండగ మూడు సంవత్సరములకు ఒక పర్యాయము నిర్వహించెదరు. ఈ గ్రామంనకు దగ్గరగా ఉన్న చట్టుపక్కల గల జంపాలెం, మూల జంప, గోకినాడ, కొత్తపాలెం, రామారాయుడుపాలెం, తురంగల పాలెం నుండి ఉదయాన్నే వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకుంటారు. అలాగే ఈ గ్రామంనకు భారీగా గ్రామదేవత పండగ చూచుటకు ఈగ్రామ బంధువులు వచ్చెదరు. ఉదయం నుండి అభిషేకంలు, కుంకుమ పూజలు జరుపును. మధ్యాహ్నం నుండి పలు సాంస్కృతిక కార్యక్రమాలు, రాత్రి డాన్స్ బేబి డాన్స్ రేలారే, రేలా అని పలు ప్రోగ్రామ్స్ వుండునని ఉత్సవ కమిటీ ఛైర్మన్ యల్లపు గోపి, యల్లపు శ్రీను, యల్లపు పైడినాయుడు, యల్లపు త్రినాధ్, యల్లపు పరమేశ్వరరావు, యలమంచిలి రూరల్ పోలీసు వారు ఎస్ఐ రాము వారి సిబ్బంది ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహిస్తారని చెప్పియున్నారు.

# బ్రాండ్ ఫ్యాక్టరీ 'వీకెండ్ ఫ్రీ షాపింగ్'ఆఫర్లు

విశాఖపట్నం : భారతదేశంలో అగ్రగామిగా నిలిచిన బ్రాండ్ ఫ్యాక్టరీ సోమవారం ఆశీలమెట్ట షోరూంలో ఫ్రీ షాపింగ్ వీకెండ్ ఆఫర్లను విడుదల చేసింది. ఈ మేరకు షాపింగ్‌మాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో స్టోర్ మేనేజర్ విద్యాసాగర్ మాట్లాడుతూ డిసెంబర్ 12 నుంచి 16వతేదీ వరకు జరిగే ఫ్రీ షాపింగ్ వీకెండ్ నిర్వహించనున్నామన్నారు. వినియోగదారులు దీనిలో 5 వేల రూపాయలు షాపింగ్ చేస్తే అందుకు గాను రూ.2వేలు చెల్లిస్తే సరిపోతుంది. అలా చెల్లించిన సొమ్ములో 1200 విలువ చేసే గిఫ్ట్ ఓచర్లు, రూ.500లు దుస్తులు, రూ.300 ఫ్యూచర్ పే క్యాష్ బ్యాక్‌గా తిరిగి పొందే అవకాశముంది. ఈ షాపింగ్‌లో అంతర్జాతీయ ఖ్యాతినారించిన 200లకు పైగా ఒరిజినల్ బ్రాండ్లను ఎంచుకోవచ్చు. రూ.250 ప్రీమియం పాస్‌లు ఇద్దరికి ఉదయం 8 గంటల నుంచి స్టోర్‌లోకి సత్వరమే ప్రవేశానికి వీలుకల్పిస్తోంది. రూ.100లతో క్లాసిక్ పాస్‌లు ఇద్దరికి ఉదయం 11 నుంచి ప్రవేశం ఉంటుందన్నారు. డిసెంబర్ 18 నుంచి 31 మధ్యకాలంలో మీరు చేసే మీ తదుపరి కొనుగోలు సందర్భంగా మీ టిక్కెట్ల విలువను తిరిగి పొందవచ్చన్నారు. ఈ షాపింగ్ ఈవెంట్‌కు మీ టిక్కెట్లను వెంటనే బుక్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో షాపింగ్‌మాల్ ప్రతినిధులు లక్ష్మణరావు, రవికృష్ణ, గణేష్, జనార్ధన్, ఇమ్రాన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జాతీయస్థాయి పోటీలలో మొదటి బహుమతి సాధించిన

# ఏపీఈపీడీసీఎల్ డివిజనల్ ఇంజనీర్



విశాఖపట్నం: ప్రధానమంత్రి సహజ్ బిజిలి హర్ ఘర్ యోజనా సౌబాగ్య జింగిల్ పోటీలో ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థలో ప్రాజెక్టు-1 విభాగంలో డివిజనల్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న మువ్వల లక్ష్మణరావు పాల్గొని జాతీయస్థాయిలో మొదటి బహుమతిని సాధించారు. ఈ జింగిల్ పోటీలలో మువ్వల లక్ష్మణరావు తయారుచేసిన 'ఇంపాక్ట్ ఆఫ్ ఎలక్ట్రిఫికేషన్ ఇన్ నేషన్ బిల్డింగ్' అనే వీడియోకు మొదటి బహుమతి లభించింది. ఈ పోటీలో బహుమతిగా రూ.50,000లు చెక్కును ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ హెచ్.వై.దొర చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా హెచ్.వై.దొర, బి.శేషుకుమార్, ముప్వల లక్ష్మణరావును అభినందిస్తూ, సంస్థకు మరిన్ని ఉన్నత సేవలు అందిస్తూ మరెన్నో విజయాలు సాధించాలన్నారు.

సినిమా ఛాన్స్
త్వరలో మేము నిర్మిస్తున్న మల్టీస్టార్ చిత్రానికి నూతన నటీనటులు వెంటనే కావలెను.
95819 91533

కో-ప్రొడ్యూసర్ కావలెను
ముగ్గురు ప్రముఖ హీరోలతో మేము నిర్మిస్తున్న మల్టీస్టార్ మూవీకి సహాయ నిర్మాతలు వెంటనే కావలెను
73965 61489

**IN THE HONOURABLE COURT OF THE XII TH ADDITIONAL DISTRICT JUDGE AT VISAKHAPATNAM.**

**I.A.NO.1000/2018 IN O.S.498/2018**

**Between:**
**Smt.Bodapati Kanaka Durga ...Petitioner/Plaintiff**
**And**
**Smt.Natti Bhadravathi & 03 Others ...Respondents/Defendants**

**NOTICE**

**To,**
**R-1 Smt.Natti Bhadravathi, W/o. N.Appala Ramakrishna, Hindu, Aged 55 years, Residing at D.No.45-20-23, Abid Nagar, Akkayyapalem, Visakhapatnam - 16.**
**R-2 Sri.Natti Appala Ramakrishna Hindu, Aged 61 years, Residing at D.No.45-20-23, Abid Nagar, Akkayyapalem, Visakhapatnam - 16.**
**R-3 Sri.Natti Sarvajit, S/o.N.Appala Ramakrishna, Hindu, Aged 30 years, Residing at D.No.45-20-23, Abid Nagar, Akkayyapalem, Visakhapatnam - 16.**
**R-4 Sri.Natti Sanjana, D/o.N.Appala Ramakrishna, Hindu, Aged 28 years, Residing at D.No.45-20-23, Abid Nagar, Akkayyapalem, Visakhapatnam - 16.**

Please take notice that the above named Petitioner/Plaintiff has filed the above mentioned I.A. 1000/2018 in O.S. 498/2018, instituted against you. Both the IA and suit stand posted to **31-12-2018 at 10.30** for your appearance. You are hereby summoned to appear in the above Court in person or through an advocate duly instructed, failing which the matter will be heard and determined in your absence, expartee, as per law.

**S.SRINIVAS & B.V.R.MURTHY**
**Advocates**
**Seethammadhara,**
**Visakhapatnam.**
**Mob: +91-9182021376.**

# ఆంధ్రప్రదేశ్ వాడే-ర్యూ కరాటే సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు




గాజువాక : గత రెండురోజులుగా స్థానిక వికాశ్‌నగర్ రాజీవ్ గాంధీ ఇన్‌డోర్ స్టేడియంలో రాష్ట్రస్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ జిల్లాల నుండి సుమారు 1150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. శనివారం జరిగిన బెల్ట్ గ్రేడింగ్ టెస్టులలో వివిధ కరాటే కలర్ బెల్ట్‌లను, సర్టిఫికెట్స్‌ను గెలుచుకున్నారు. ఈ పోటీలు సంస్థ చైర్మన్ బొగ్గు శ్రీను ఆధ్వర్యంలో సంస్థ చీఫ్ రిఫరీ సిహెచ్ శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి గోపాలరావు, చీఫ్ ఆర్గనైజర్ జివిసిహెచ్‌ఎన్ మూర్తి నిర్వహించారు. ఆదివారం జరిగిన కుమిటీ, కాటా విభాగాలలో విజేతలకు ముఖ్య అతిధుల చేతులమీదుగా సర్టిఫికెట్స్, మెడల్స్‌ను అందచేశారు. ఈ పోటీలలో ప్రథమ స్థానం 315 పాయింట్స్‌తో విశాఖపట్నం, 252 పాయింట్స్‌తో వెస్ట్ గోదావరి ద్వితియస్థానం, 185 పాయింట్స్‌తో శ్రీకాకుళం తృతియస్థానం, రెండవ తృతియ స్థానంలో 133 పాయింట్స్‌తో విజయనగరం నిలిచాయి. ఈ ఓవరల్ చాంపియన్‌షిప్‌లను అతిధుల చేతుల మీదుగా అందచేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కె. ప్రభాకర్ ఎసిపి ట్రాఫిక్, కె. రంగరాజు ఎసిపి హార్బర్, గౌరవ అతిధులుగా ముక్కా శ్రీనివాసరావు, ఐ ప్రసన్నకుమార్ (సిని ఆర్టిస్టు), పి. హరినారాయణ, ఎస్‌కె శ్రీను (సిని ఆర్టిస్టు), ఆర్గనైజింగ్ చైర్మన్ బొగ్గు శ్రీను, చీఫ్ రిఫరీ సిహెచ్ శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి గోపాలరావు, చీఫ్ ఆర్గనైజర్ జివిసిహెచ్‌ఎన్ మూర్తి మరియు కరాటే ప్రతినిధులు కె. వెంకటరెడ్డి, బి. వెంకటరావు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చెయ్యండి



అరకు: మండలంలో గిరిజన సంక్షేమశాఖ మరియు ఆరోగ్యమంత్రి, రాష్ట్ర గిరిజన మంత్రి అయిన కిడారి.తనయుడు, కిడారి.శ్రావణ్ కుమార్ అరకులోయ పర్యటన సందర్భంగ పర్యాటక శాఖ పున్నమి రిసార్ట్స్ సమావేశంలో ఆయన తెలుగుదేశం కార్యకర్తలతో మాట్లాడుతు, నియోజక వర్గంలో తెలుగుదేశం ప్రభుత్వం రావాలి అంటే కష్టపడి అందరు పని చెయ్యాలి, మన్యం ప్రాంతంలో జరుగుతున్న అభివృధి పనులు కోసం పర్యవేక్షణ చేసి, ప్రజలకు న్యాయం చేసేలా ప్రతి కార్యకర్త ప్రతి ఒక్కరు క్రుషి చెయ్యలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన యస్.టి,యస్.సి సెల్ కార్యదర్శి సివేరి.అబ్రహం, అనంతగిరి జెడ్.పి.టి.సి కోట్యడ.అప్పారావు, అనంతగిరి ఎమ్.పి.పి పైడితల్లి, శెట్టి.లక్ష్మణుడు, శెట్టి.బాబూరావు, తదితర కార్యకర్తలు అభిమానులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# టీచర్లపోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలి

యానాం: పుదుచ్చేరి ప్రభుత్వం యానాంలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను తక్షణం భర్తీచేసేలా చర్యలు చేపట్టాలని డిఎంకె పార్టీ కన్వీనర్ ఎస్ఎంటి. భాష డిమాండ్ చేశారు. ఇటివల పుదుచ్చేరి విద్యాశాఖ కొన్ని పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీచేసి నెల రోజులు గడుస్తున్నా ఆ పోస్టుల భర్తీకి ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం నిరుద్యోగ టీచర్లకు తీవ్ర నిరాశను మిగిలిస్తున్నారన్నారు. వివిధ ప్రైమరీ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్లపోసుటలకు శాశ్వత ప్రాతిపదికన పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీచేయాలన్నారు. అయితే ప్రభుత్వం తాత్కాలిక ప్రాతిపదికన తీయడానికి కసరత్తుచేస్తున్నట్లు ప్రయత్నిస్తుందని ఇది ఎంతమాత్రం తగదన్నారు. ప్రభుత్వానికి విద్యాను ప్రైవేటీకరణ చేయాలన్న లక్ష్యంతో ఈ చర్యలకు పూనుకుంటుందన్నారు. ఇప్పటికే యానాంలో సదుపాయాలు లేని ప్రైవేట్ విద్యా సంస్థలకు అనుమతులిచ్చి ప్రభుత్వ పాఠశాలల పతనానికి పూనుకున్నారని ఆయన ఆరోపించారు. ఒకపక్క టీచర్లపై స్కూలులో పిల్లలను చేర్పించాలని వత్తిడి తెస్తూ మరో పక్క ప్రైవేట్ పాఠశాలలకు అనుమతులు ఇవ్వడం తగదన్నారు. ప్రభుత్వ పాఠశాలలను రక్షించాలంటే సదుపాయాలు లేని ప్రైవేట్ పాఠశాలల అనుమతులు రద్దుచేస్తే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరే అవకాశం ఉంటుందన్నారు. టీచర్ల పోస్టులు భర్తి త్వరితగతిన పూర్తిచేస్తే తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలో చేర్పించేందుకు వీలుకలుగుతుందని అయన అన్నారు.

# భీమిలి నియోజకవర్గంలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమం



భీముని పట్టణము: భీమిలి నియోజకవర్గం జివిఎంసి 5.వ వార్డు పి.పి.కాలనీలో వార్డు అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, కాలనీ ప్రెసిడెంట్ ఉమాదేవి ఆధ్వర్యంలో రావాలి జగన్ కావాలి జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల పాల్గొని మాట్లాడారు. మరొక నాలుగు నెలల్లో ఎలక్షన్స్ దగ్గర పడ్డాయని కాబట్టి ప్రతి గడపకు వెళ్లి జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాలు కోసం వివరించి పార్టీ బలోపేతం చేసేందుకు కష్టపడాలి అన్నారు. ప్రతి ఒక్కరు తెలుగుదేశం కుట్ర రాజికీయాలుని తిప్పికోట్టలన్నారు . ఈ ఎలక్షన్స్‌తో రాష్ట్రానికి పడ్డ తెగులు వదులుతుంది అన్నారు.. చంద్రబాబు నాయుడు తన కుమారుడు లోకేష్ కోసం రాష్ట్ర భవిష్యత్‌తో ఆడుకుంటున్నారని .. ఈ విషయాల్ని ప్రజలు గమనించారు. కాబట్టి రానున్న ఎలక్షన్స్‌లో తెలుగుదేశం పార్టీకి తగిన బుద్ది చెప్పాలని కోరారు. రానున్నది జగనన్న ప్రభుత్వం కాబట్టి మన అందరికీ కష్టాలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు,, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 15లోగా దరఖాస్తుచేసుకోవాలి

తాళ్లరేవు: 2019 - 20 విద్యాసంవత్సరానికి జవహర్ నవోదయ విద్యాలయాలలో ప్రవేశాల కొరకు ఈ నెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి ఎ. మంగయ్యమ్మ తెలిపారు. ఇప్పటివరకు మండల పరిధిలోని పాఠశాలల నుండి సుమారు 250 మంది దరఖాస్తు చేసుకున్నారని ఈ నెల 15 లోగా ఆసక్తిగల విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దరఖాస్తులకు ఆన్‌లైన్ ద్వారా మాత్రమే పూర్తి చేయాలని మిగిలిన వివరాలకు ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలని ఆమె తెలిపారు.

# మృతుల కుటుంబాలకు పరామర్శ

తాళ్లరేవు: ఇటీవల మృతిచెందిన పలువురు కుటుంబ సభ్యులను ముమ్మడివరం నియోజకవర్గ వైఎస్ఆర్‌సిపి కోఆర్డినేటర్ పి. సతీష్‌కుమార్ పరామర్శించారు. నీలపల్లి పంచాయతీ వైఎస్ఆర్ సిపి గ్రామ కమిటీ కన్వీనర్ పట్టా దుర్గారావు సొదరుడు కట్టా వెంకటరమణ కుమారుడు కట్టా జియార్‌స్వామి ఇటీవల మృతి చెందాడు, బాపనపల్లి గ్రామానికి చెందిన పంపన శ్రీనివాసు ఇటీవల మృతిచెందగా మృతుని తండ్రి బ్రహ్మాజి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సాదా గోవింద్‌కుమార్, పార్టీ మహిళాధ్యక్షురాలు రేవు మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్వో తులా.రాముడుకు ఘన సన్మానం



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం దేవస్థానం పిఆర్వో తులా.రాముడును దేవస్థానం పాలకమండలి సభ్యులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.అయితే ఇటీవల గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేసి అధిక సంఖ్యలో భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గొనే విధంగా కృషి చేయడంలో తన పట్టు సాధించడంలో విజయం కావడంతో ఆయనకు దేవస్థానం పాలకమండలి చైర్మెన్ ఐవి.రోహిత్ పాలకమండలి సభ్యులు కొత్త.కొండబాబు, అవసరాల. లోవరాజు తదితరులు పాల్గొని ఘనంగా సన్మానించారు.

# సత్యదేవున్ని దర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల.నెహ్రూ జెడ్పీ చైర్మెన్ నవీన్

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల.నెహ్రూ, ఆయన కుమారుడు జెడ్పీ చైర్మెన్ నవీన్ కుమార్ కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ మర్యాదలతో దేవస్థానం పిఆర్వో. తులా.రాముడు, పాలకమండలి సభ్యుడు కొత్త.కొండబాబు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీస్సులు అందజేశారు. అనంతరం పిఆర్వో తులా.రాముడు శ్రీ స్వామివారి ప్రసాదాన్ని, శ్రీ స్వామివారి జపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ టీడీపీ అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు, బలువు.రాంబాబు, రాజాల.చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



*సోమవారం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నిర్వహించిన డయల్ యువర్ ఎమ్మెల్యేకు 77 ఫోన్‌కాల్స్ వచ్చాయి. అత్యధికంగా రోడ్లు తవ్వేశారు.. అలాగే వదిలేశారని ఫోన్ కాల్స్ రావడం గమనార్హం. యుద్ధప్రాతిపదికన భూగర్భ విద్యుత్ కేబుల్‌లైన్లు పనులు జరుగుతున్నాయని త్వరాలోనే పనులు పూర్తవుతాయని వారికి వివరణ ఇచ్చారు.*

# డ్రైవర్లు నిబంధనలు పాటించి వాహనాలు నడపాలి



యలమంచిలి, డ్రైవర్లుతన వాహానాలను నడిపేటప్పుడు నిబంధనలు పాటించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడాలని రూరల్ ఎస్ఐ రాము అన్నారు. సోమవారం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఆటో మోటారు యునియన్ డ్రైవర్లుకు నిబంధనలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ ట్రాఫిక్ నిబంధనలు, వాహనంకు కావలసిన రికార్డులు, డ్రైవింగ్ సమయంలో పాటించవలసిన జాగ్రత్తలపై అవగాహన కలిగించారు. అలాగే స్కూల్ పిల్లలను తీసుకువెళ్లె ఆటోలు పరిమితంగా పిల్లలను ఎక్కించాలన్నారు. డ్రైవర్ ప్రక్కన ప్రయాణీకులను ఎక్కించరాదన్నారు. ఆటోలో పరిమితికి మించి ఎక్కువమంది ప్రయాణీకులను ఎక్కిండం వల్ల ప్రయాణంలో ప్రమాదాలకు గురైతే ఆటువంటివారి కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. అటువంటి పరిస్థితి రాకుండా డ్రైవర్లు జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఎమ్. దేముడు, యస్. అప్పలరాజు, సెక్రటరీ యస్. కె. శ్రీనివాస్, యలమంచిలి ఆటో ఇతర యూనియన్ నాయకులు మరియు దిమిలి ఆలో యునియన్ ప్రెసిడెంట్ కక్కల మోహన్‌రావు, కార్యదర్శి పూడి అప్పారావు, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్‌సిపీ కాకినాడ పార్లమెంటరీ జిల్లా ఎస్సీ సెల్‌కు ఎంపికైన జిల్లా కార్యదర్శులు



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కాకినాడ పార్లమెంటరీ జిల్లా ఎస్సీ సెల్‌కు ప్రత్తిపాడు నియోజకవర్గం నుండి ఎంపికైన జిల్లా ప్రధాన కార్యదర్శిలు,, కార్యదర్శిలు, ఏలేశ్వరం, ప్రత్తిపాడు, శంఖవరం, రౌతాలపుడి, మండల ఎస్సీ సెల్ కన్వీనర్‌లు ప్రత్తిపాడు నియోజకవర్గం కో.ఆర్డినేటర్ పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్‌ని కలసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.

# ఎన్నికల హామీలను అమలుచేయాలి

యానాం: పుదుచ్చేరిలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణం అమలుచేయాలని డిఎంకెపార్టీ కన్వీనర్ ఎస్ఎంటి భాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2016లో జరిగిన శాసనసభ ఎన్నికలలో యానాం నుంచి మంత్రి మల్లాడి క్రిష్ణారావు తాను విజయం సాధిస్తే ప్రతిఒక్కరికి కలర్ టి.వి., డబల్‌కాట్, ఫ్రిజ్ ఇస్తామని ఎన్నికల హామీ ఇచ్చారని మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఈ ఎన్నికల హామీపై ఎటువంటి ప్రకటన చేయకపోవడం ప్రజలకు ఆగ్రహం తప్పిస్తుందన్నారు. అలాగే ఎన్నికల ప్రచారంలో యానాం నుండి మల్లాడి విజయం సాధిస్తే ఎస్సీలకు నామినేట్ ఎమ్మెల్యే పదవి ఇప్పిస్తామని అప్పటి కాంగ్రెస్ నాయకులతో కలిసి మల్లాడి హామీ ఇచ్చారని ఆ హామీ దాదాపుగా కనుమరుగు అయిపోయిందని కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఏకపక్షంగా బిజెపి నాయకులకు నామినేటెడ్ ఎమ్మెల్యే పదవులు కట్టబెట్టిన విషయం తెలిసిందేన్నారు. దీనికి కాంగ్రెస్ పార్టీ నాయకుల నిర్లక్ష్యం వైఖరి వలన బిజెపికి అనుకూలంగా మారిందన్నారు. ఇచ్చిన హామీలను మర్చిపోవడం కాంగ్రెస్ పార్టీకి తగదని తక్షణం హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు.

# 19న ద్రోణంరాజు జయంతి

## ఉత్తరాంధ్ర కాంగ్రెస్ శ్రేణుల సదస్సు



విశాఖపట్నం: దివంగత మాజీ ఎంపి కాంగ్రెస్ నాయకులు ద్రోణంరాజు సత్యనారాయణ 86వ జయంతి వేడుకను పురస్కరించుకుని ఈ నెల 19న సిరిపురం గురుజాడ కళాక్షేత్రంలో మధ్యాహ్నం మూడు గంటలకు ఉత్తరాంధ్ర కాంగ్రెస్ శ్రేణులతో పెద్దఎత్తున సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ మాజీ ప్రభుత్వ విప్ ద్రోణంరాజు శ్రీనివాసు తెలియజేశారు. సోమవారం ఉదయం జగదాంబ సెంటర్ నగర కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుకు ఎఐసిసి కార్యదర్శి మాజీ కేరళ ముఖ్యమంత్రి ఉమాన్‌చాంది, మాజీ ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు రఘువీరారెడ్డి, మాజీ కేంద్రమంత్రులు పల్లంరాజు, కిల్లి కృపారాణి, కిషోర్ చంద్రదేవ్, మాజీ మంత్రి బాపిరాజు, ఎంపి టి సుబ్బరామిరెడ్డి తదితర నాయకులు హాజర అవుతున్నారని తెలిపారు. వీరితో పాటు ఉత్తరాంధ్ర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరవుతున్నారన్నారు. నా తండ్రి 1978లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేస్తు అంచెలంచెలుగా ఎదిగి ఎన్నో పదవులు అలంకరించారన్నారు. అనేక మంది ఆయనను రాజకీయ గురువుగా చేసుకొని ఎదిగారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు బేహారా భాస్కరరావు, మహిళ అధ్యక్షురాలు పి. రమణ కుమారి, విజయనగరం డీసీసీ అధ్యక్షుడు ఎడ్ల ఆదిరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సతీష్‌వర్మ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సత్యనారాయణరాజు, వుడా రవి. కంటూముచ్చు తాతారావు, న్యాయవాది శ్రీనివాసరావు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా పరవాడలో మాజీ ఎమ్మెల్యే పైలా వర్ధంతి



పరవాడ: మండల కేంద్రమైన పరవాడ సంతబయలు వద్ద సోమవారము పరవాడ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ పైల అప్పలనాయుడు (నాయుడుబాబు) వర్ధంతి ఘనంగా జరిగింది. మాజీ ఎమ్మెల్యే అప్పలనాయుడు తనయుడు వైసిపిరాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు అద్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా అనకాపల్లి పార్లమెంట్ వైసిపి సమన్వయకర్త వరుదుకళ్యాణి, పెందుర్తి నియోజకవర్గ సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్ రాజ్ పోల్గోన్నారు. ముందుగా అప్పలనాయుడు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరము అతిథిలు మాట్లడుతూ పరవాడనియోజకవర్గానికి అయనచేసిన సేవలును కొనియాడారు. వైసిపి జిల్లా ప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు మాట్లడుతూ రాజకీయాలుకు అతీతంగా తన మన భేధం లేకుండా పరవాడ నియోజకవర్గాన్ని అభివృద్ది పథంవైపు నడిపించిన ఘనత పైల అప్పలనాయుడుకే దక్కిందని ఈ సందర్భంగా అయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల పార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, సీతారామయ్య, వైసిపి సినీయర్ నాయకులు పైల పోతినాయుడు (పెద్దింటి), చల్లా కనకారావు, వెన్నెల సన్యాశిరావు, పైల అప్పలనాయుడు, బండారు రామారావు, వైసిపి యూత్ అద్యక్షులు పెదిశెట్టిశేఖర్ , పైల హరేష్, బురదరాజు, బొద్దపుచిన్నారావు, గెడ్డంఉమ, చీపురుపల్లి సన్యాశిరావు, పోతల అప్పలనాయుడు, పైలనరేష్, రొంగలి అప్పారావు, జిల్లాలోగల వైసిపి నాయకులు పైలఅప్పలనాయుడు అబిమాన్లు తథితర్లు అదికసంఖ్యలో పోల్గోన్నారు.

# చిత్రభాను

## వాళ్లు అసలైన నిర్మాతలు కాదు



ఒకప్పుడు సినిమా హీరోయిన్‌గా సౌత్ ఇండియాతో పాటు హిందీ చిత్రాల్లో ఓ వెలుగు వెలిగారు ఖుష్బూ. తమిళ దర్శకుడు సుందర్‌ను పెళ్లాడిన ఆమె, హీరోయిన్‌గా తన కెరీర్ ముగిసిన తర్వాత రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. పాలిటిక్స్‌లోనూ తనదైన ముద్ర వేస్తూ దూసుకెళుతున్నారు.

పెళ్లికి ముందు సెక్స్, కన్యత్వం లాంటి అంశాల్లో గతంలో ఖుష్బూ చేసిన స్టేట్మెంట్స్ వివాదాస్పదం అయ్యాయి. దీంతో పాటు కాస్టింగ్ కౌచ్ ఇష్యూలో కూడా ఖుష్బూ తనదైన వాదన వినిపించారు. తాజాగా ఓ తెలుగు ఛానల్ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె పలు అంశాలపై స్పందించారు. పెళ్లికి ముందు సెక్స్ అంశంలో నేను చెప్పింది ఒకటి... ప్రచారం చేసింది మరొకటి అని ఖుష్బూ స్పష్టం చేశారు. తమిళనాడులో కొన్ని ఏరియాల్లో హెచ్ఐవి ప్రభావం ఎక్కువగా ఉంది, పెళ్లికి ముందు సెక్స్ అనేది ఇక్కడ చాలా ఎక్కువ అనడానికి చెత్తుకుప్పల్లో దొరుకుతున్న పసికందులే నిదర్శనం. ఒక వేళ ఎవరైనా పెళ్లికి ముందు సెక్స్‌లో పాల్గొంటే హెచ్ఐవి నుంచి రక్షణ పొందడానికి, గర్భం రాకుండా ఉండటానికి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని మాత్రమే నేను చెప్పాను. కానీ నా వ్యాఖ్యలను తమిఓనాడులోని రెండు పార్టీలు వక్రీకరించి ప్రచారం చేశారు అని ఖుష్బూ తెలిపారు.

## చీకటిరాజ్యానికి రాజు



మోహన్‌లాల్ కథానాయకుడిగా నటిస్తున్న మలయాళ చిత్రం ఒడియన్. శ్రీకుమార్ మీనన్ దర్శకుడు. ఈ చిత్రాన్ని అదే పేరుతో దగ్గుపాటి క్రియేషన్స్ పతాకంపై రామ్ దగ్గుపాటి, సంపత్‌కుమార్ తెలుగులో అందిస్తున్నారు. 14న ప్రేక్షకుల ముందుకురానుంది. నిర్మాతలు మాట్లాడుతూ సరికొత్త నేపథ్యంలో ఆద్యంతం ఆసక్తికరంగా రూపొందిన చిత్రమిది. ఈ సినిమాలో మోహన్‌లాల్ 35 ఏళ్ల యువకుడిలా కనిపిస్తారు. అందుకోసం ఆయన చాలా శ్రమించారు. ప్రారంభం నుంచి సర్వత్రా ఆసక్తిని రేకెత్తిస్తున్న ఈ చిత్రంలోని గ్రాఫిక్స్ అద్భుతంగా కుదిరాయి. దక్షిణాదిలో భారీ క్రేజ్ నెలకొన్న ఈ చిత్రాన్ని మలయాళంతో పాటు తెలుగు, తమిళ భాషల్లో డిసెంబర్ 14న విడుదల చేస్తున్నాం. చీకటిరాజ్యానికి రాజైన ఓడియన్ అనే వ్యక్తి కథ ఇది. పీటర్ హెయిన్స్ యాక్షన్, అబ్బుర పరిచే గ్రాఫిక్స్, మోహన్‌లాల్ నటన చిత్రానికి హైలైట్స్‌గా నిలుస్తాయి.

55 ఏళ్ల వయసులో 35 ఏళ్ల యువకుడిగా మోహన్‌లాల్ కనిపించే సన్నివేశాలు ఆకట్టుకుంటాయి. ఇటీవల విడుదల చేసిన టీజర్‌కు మంచి స్పందన లభిస్తోంది. కొత్త పంథాలో ప్రయోగాత్మకంగా రూపొందిన ఈ చిత్రం తప్పకుండా ఆకట్టుకుంటుంది అన్నారు.

## 96 తెలుగు రీమేక్‌లో?



ప్రేమ తాలూకు జ్ఞాపకాల్ని గుర్తుకుతెస్తూ హృద్యమైన ఇతివృత్తంతో రూపొందిన తమిళ చిత్రం 96 ఘన విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. విజయ్‌సేతుపతి, త్రిష జంటగా నటించిన ఈ చిత్రం ఇటీవలే విడుదలై వాణిజ్యపరంగా కూడా మంచి వసూళ్లను సాధించింది. గడచిపోయిన ప్రణయ జ్ఞాపకాలకు అందమైన దృశ్యరూపంలా సాగిన ఈ చిత్రం ప్రేక్షకుల హృదయాల్ని స్పృశించింది. ముఖ్యంగా త్రిష అభినయం ప్రధానాకర్షణగా నిలిచింది. తాజాగా ఈ చిత్రాన్ని తెలుగులో పునర్నిర్మించబోతున్నారు. తెలుగు వెర్షన్‌లో కథానాయకుడిగా నాని, రానా, శర్వానంద్ పేర్లు ప్రచారంలో ఉన్నాయి. ఇక తెలుగు రీమేక్‌లో త్రిష కథానాయికగా నటించే అవకాశముందని తెలుస్తున్నది. కథలో అతిప్రధానమైన కథానాయిక పాత్రకు మాతృకలో నటించిన త్రిష మాత్రమే న్యాయం చేయగలదని చిత్ర బృందం భావిస్తున్నారని చెబుతున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత త్రిష తెలుగులో రీఎంట్రీ ఇవ్వబోతుండటం ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇదిలావుండగా 96 తెలుగు రీమేక్ హక్కుల్ని దిల్‌రాజు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై ఆయన ఈ చిత్రాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. తమిళ మాతృకకు దర్శకత్వంలో వహించిన ప్రేమ్‌కుమార్ తెలుగు రీమేక్‌ను డైరెక్ట్ చేయబోతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక సమాచారాన్ని త్వరలో ప్రకటించనున్నారని సమాచారం.

## ప్రభాస్ పెళ్లి గురించి.. రాజమౌళి జోస్యం



మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచురల్ యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ వివాహం గురించి హాట్ హాట్ గా చర్చ జరుగుతోంది. ఆ మధ్య ప్రభాస్ వివాహం గురించి ఎన్నో రూమర్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. చివరకు అనుష్క, ప్రభాస్ పెళ్ళికి రెడీ అవుతున్నారనే వార్తలు వచ్చాయి. ఈ వార్తలని అనుష్క, ప్రభాస్ తీవ్రంగా ఖండించారు. అయినా కూడా ప్రభాస్ పెళ్లి గురించి ఏదో ఒక వార్త బయటకు వస్తూనే ఉంది. తాజాగా ప్రభాస్, రాజమౌళి, రానా కాఫీ విత్ కరణ్ షోలో పాల్గొన్నారు. ఈ విషయాన్ని కరణ్ జోహార్ సోషల్ మీడియాలో తెలియజేశారు. రాజమౌళి దర్శత్వంలో తెరకెక్కిన బాహుబలి చిత్రాన్ని బాలీవుడ్ బడా నిర్మాత కరణ్ జోహార్ హిందీలో విడుదల చేసిన సంగతి తెలిసిందే. ప్రభాస్ బాహుబలిగా, రానా బల్లాల దేవుడిగా నటించిన బాహుబలి ప్రపంచ వ్యాప్తంగా చరిత్ర సృష్టించింది. ఈ చిత్రంతో రాజమౌళి ఖ్యాతి దశదిశలా వ్యాపించడమే కాక ప్రభాస్, రానా క్రేజీ హీరోలుగా మారిపోయారు. కాఫీ విత్ కరణ్ ఇటీవల రాజమౌళి, రానా, ప్రభాస్ ముగ్గురూ కాఫీ విత్ కరణ్ షోలో పాల్గొన్నారు. ఈ షో ఇంకా ప్రసారం కాలేదు. కానీ ఆసక్తికరమైన విషయాలు లీక్ అవుతున్నారు. రాజమౌళి, ప్రభాస్, రానా కలసి కరణ్ జోహార్ తో చాలా సరదాగా గడిపినట్లు తెలుస్తోంది. త్వరలో ప్రసారం కానున్న ఈ షొపై సర్వత్రా ఉత్కంఠ నెలకొని ఉంది. ఈ ముగ్గురితో కలసి ఉన్న ఫోటో షేర్ చేస్తూ నేను గర్వించే కప్ ఆఫ్ కాఫీ.. టీం బాహుబలి అని కరణ్ జోహార్ పోస్ట్ చేశారు. ప్రభాస్ పెళ్లి గురించి చర్చ ఈ షోలో ప్రభాస్ పెళ్లి గురించి చర్చ జరిగినట్లు తెలుస్తోంది. కరణ్ జోహార్ నీ పెళ్లి ఎప్పుడు అని ప్రభాస్ ని ప్రశ్నించగా.. రాజమౌళి మధ్యలో కల్పించుకుని జోస్యం చెప్పినట్లు సమాచారం. ప్రభాస్ కంటే ముందుగా రానా పెళ్లి అవుతుందని రాజమౌళి వ్యాఖ్యానించారట. ఇలా లీక్ అవుతున్న అంశాలు ఈ ఎపిసోడ్ పై ఆసక్తి పెరుగుతున్నాయి. నాకు చాలా బద్ధకం..అదే నా బలహీనత అని ప్రభాస్ చెప్పాడట. బాహుబలి ఐదేళ్ల ప్రయాణం గురించి రాజమౌళి ఎన్నో విషయాలు తెలియజేసినట్లు తెలుస్తోంది. కరణ్ జోహార్ కన్ను పడిందా ప్రస్తుతం రాజమౌళి ఆర్ఆర్ఆర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఈ చిత్రంపై కూడా కరణ్ జోహార్ కన్నుపడ్డట్లు తెలుస్తోంది. ఇక ప్రభాస్ తో కూడా ఓ చిత్రాన్ని చేసేందుకు కరణ్ జోహార్ ఎప్పటినుంచో ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ సాహో చిత్రంతో బిజీగా ఉన్నాడు. ఈ చిత్రం తెలుగు, తమిళ, హిందీ భాషల్లో 200 కోట్ల బడ్జెట్ లో తెరకెక్కుతోంది.

## ఫస్ట్ వీకెండ్ రూ. 670 కోట్ల వసూలు,

ఆక్వామ్యాన్... కొన్ని రోజులుగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రం. అమెరికా, ఇండియా కంటే ముందే ఈ చిత్రం చైనాలో విడుదలైంది. డిసెంబర్ 7న డ్రాగన్ దేశపు థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం ఓపెనింగ్స్ పరంగా అదరగొట్టింది. డిసెంబర్ మాసంలో చైనాలో హయ్యెస్ట్ టోటల్ సాధించిన చిత్రంగా 'ఆక్వామ్యాన్' రికార్డులకెక్కింది. డిసెంబర్ 7న విడుదవ్వగా తొలి 3 రోజుల్లో 93.6 మిలియన్ డాలర్లు వసూలు చేసింది. అంటే దాదాపు రూ. 670 కోట్లు. జేమ్స్ వాన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఊహకందని ఓ కొత్త ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకెళ్లబోతోంది. జేసన్ మొమోవా ఈ చిత్రంలో 'ఆక్వామ్యాన్' పాత్రను పోషించారు.

ఇందులో విజువల్ ఎఫెక్ట్స్ ప్రేక్షకులను అబ్బురపరచున్నాయి. బడ్జెట్ ఎంతో తెలుసా? 'ఆక్వామ్యాన్' చిత్రాన్ని రూ. 1150 కోట్ల పైచిలుకు బడ్జెట్‌తో తెరకెక్కించారు. ప్రముఖ హాలీవుడ్ సినీ నిర్మాణ సంస్థ వార్నర్ బ్రదర్స్ ఈ మూవీని ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయబోతోంది.

## పోస్టర్‌బాయ్ ప్రేమకథ



విజయ్‌ధరణ్, అక్షతసోనావానే, రాశీసింగ్ నాయకానాయికలుగా నటిస్తున్న చిత్రం పోస్టర్. శేఖర్‌రెడ్డి, గంగారెడ్డి, ఐ.జి.రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రంతో మహిపాల్‌రెడ్డి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.

చిత్రీకరణ తుదిదశకు చేరుకున్నది. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ సినిమా బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న చిత్రమిది. పోస్టర్స్ అంటించడానికి పనికిరాని ఓ కుర్రాడు ఆ పోస్టర్స్‌లలో తన ఫొటోను ముద్రించే స్థాయికి ఎలా చేరుకున్నాడన్నది స్ఫూర్తిదాయకంగా ఉంటుంది. పాత, కొత్తతరం నటీనటుల కలయికలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాం. సిద్ధిపేట, హైదరాబాద్‌లలో కీలక ఘట్టాల్ని చిత్రీకరించాం అనితెలిపారు. మధ్యతరగతి కుటుంబ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రమిదని, ప్రేమ, నాటకీయత, భావోద్వేగాల సమాహారంగా ఉంటుందని హీరో విజయ్‌ధరణ్ చెప్పారు. 80 శాతం టాకీపార్ట్‌తో పాటు రెండు పాటల చిత్రీకరణ పూర్తయిందని, బ్యాలెన్స్‌గా ఉన్న రెండు గీతాల్ని త్వరలో తెరకెక్కిస్తామని నిర్మాతలు పేర్కొన్నారు. శివాజీరాజా, కాశీవిశ్వనాథ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: శ్రీకాంత్, సంగీతం: శాండీ.




## అడిలైడ్ టెస్టులో ఆస్ట్రేలియాపై
# భారత్ ఘనవిజయం



అడిలైడ్ టెస్టులో ఆస్ట్రేలియాపై భారత్ ఘన విజయం సాధించింది. 31 పరుగుల తేడాతో భారత్ గెలిచింది. భారత్ తొలి ఇన్నింగ్స్ 250, రెండో ఇన్నింగ్స్ 307 కాగా.. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 235, రెండో ఇన్నింగ్స్ 291 పరుగులు. అయితే.. ఈ టెస్ట్ గెలుపు భారత్‌కు ఎన్నో రికార్డులకు నాంది పలికింది. దాదాపు 11 ఏళ్ల తర్వాత ఆస్ట్రేలియా గడ్డపై భారత్ టెస్ట్‌లో విజయం సాధించింది. చివరిసారిగా 2008 జనవరిలో పెర్త్ టెస్టులో భారత్ నెగ్గింది. ఆసీస్ గడ్డపై సిరీస్ తొలి టెస్టు గెలవడం భారత్‌కు ఇదే తొలిసారి. ఆస్ట్రేలియాలో ఆడిన 45 టెస్టుల్లో భారత్‌కు ఇది ఆరో విజయం. అడిలైట్‌లో భారత్‌కు ఇది కేవలం రెండో విజయం మాత్రమే. 2003-04 పర్యటనలో అడిలైట్ టెస్టును 4 వికెట్లతో భారత్ నెగ్గింది. గత రెండు పర్యటనల్లోనూ భారత్ ఒక్క టెస్టు కూడా గెలవలేదు.

**ఓడినా.. ఆస్ట్రేలియా అరుదైన రికార్డు**

ఓడినా కూడా టెస్టు చరిత్రలో ఆస్ట్రేలియా అరుదైన రికార్డును నెలకొల్పింది. ఆసిస్ 4వ ఇన్నింగ్స్‌లో ప్రతి వికెట్‌కు కనీసం 15 పరుగులు జోడించింది. వందేళ్లకు పైగా ఉన్న టెస్ట్ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి.

**11 క్యాచ్‌లతో రిషబ్ పంత్ ప్రపంచ రికార్డ్**

ఒకే టెస్ట్ మ్యాచ్‌లో 11 క్యాచ్‌లతో రిషబ్ పంత్ ప్రపంచ రికార్డ్ సమం చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో 6, రెండో ఇన్నింగ్స్‌లో 5 క్యాచులను పంత్ పట్టాడు. అయితే.. 12 క్యాచులతో ప్రపంచ రికార్డు నెలకొల్పే అవకాశాన్ని పంత్ వదిలేశాడు. 7 పరుగుల వద్ద నాథన్ లియోన్ క్యాచ్‌ను రిషబ్ పంత్ చేజార్చాడు.

**బౌలర్ల సమిష్టి కృషితో టెస్టు మ్యాచ్‌ను గెలుచుకున్న కోహ్లీసేన**

బౌలర్ల సమిష్టి కృషితో కోహ్లీసేన అడిలైడ్ టెస్టును గెలుచుకుంది. టెస్టు మ్యాచ్‌లో బుమ్రాకు 6 వికెట్లు, అశ్విన్, హమీకి చెరో 5 వికెట్లు దక్కాయి.

**రిపీట్ అయిన 2003 హిస్టరీ..**

2003లో అడిలైడ్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లోనూ మూడో ప్లేయర్ రాహుల్ ద్రవిడ్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. ఇప్పుడు 2018లోనూ అదే అడిలైడ్‌లో జరిగిన మ్యాచ్‌లో 194 పరుగులు సాధించిన మూడో ప్లేయర్ చటేశ్వర్ పుజారాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ టైటిల్ దక్కింది.

# ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం



హైదరాబాద్: తెలుగు రాష్ట్రాలతో సహా దేశమంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరికొద్ది గంటల్లో తేలనున్నాయి. పోలింగ్ ప్రక్రియలో కీలకమైన ఓట్ల లెక్కింపు మంగళవారం ఉదయం 8గంటల నుంచి ప్రారంభం కానుంది. ఇందుకోసం రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు సర్వసన్నద్ధమయ్యారు. రాష్ట్రంలోని మొత్తం 31 జిల్లాల పరిధిలో 44 కేంద్రాల్లో 119 నియోజకవర్గాలకు సంబంధించి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. తొలుత పోస్టల్ బ్యాలెట్, త్రివిధ దళాల్లో పనిచేసిన సర్వీసు ఓట్లను లెక్కిస్తారు. ఆ తర్వాత అసలు ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించనున్నారు. ఒక్కోలెక్కింపు కేంద్రంలో 14 చొప్పున టేబుళ్లను ఏర్పాటు చేశారు. లెక్కింపు ప్రక్రియలో పాల్గొంటున్న సిబ్బందికి ఇప్పటికే రెండు దఫాలుగా శిక్షణ ఇచ్చారు. సమాచార మార్పిడికి రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు అన్ని ఏర్పాట్లూ చేశారు. లెక్కింపు కేంద్రాలకు అనుబంధంగా మీడియా సెంటర్లను అందుబాటులోకి తెచ్చారు. కేవలం 161 పోలింగ్ కేంద్రాలు ఉన్న భద్రాచలం నియోజకవర్గంలో తొలి ఫలితం తేలనుంది. 12 రౌండ్లు పూర్తయ్యే సరికి విజేత ఎవరనేది తేలిపోనుంది. రాష్ట్రంలోనే అత్యధికంగా 580 పోలింగ్ కేంద్రాలు ఉన్న శేరిలింగంపల్లి నియోజకవర్గం ఫలితం కాస్త ఆలస్యమయ్యే అవకాశం ఉంది. అక్కడ 20కి పైగా రౌండ్ల తర్వాత తుది ఫలితం రానుంది. అంతేస్థాయిలో పెద్ద నియోజకవర్గాలైన మేడ్చల్, ఎల్బీనగర్, మల్కాజ్‌గిరి స్థానాలకు 20కి పైగా రౌండ్లు పట్టే అవకాశం ఉంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ సజావుగా కొనసాగేందుకు ఎన్నికల సంఘం అన్ని చర్యలూ తీసుకుంది. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రజత్‌కుమార్ జిల్లా ఎన్నికల అధికారులు, పోలీసు యంత్రాంగంతో దూరదృశ్య సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో దిల్లీ నుంచి కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రంలో ఏర్పాట్లను జీహెచ్ఎంసీ కమిషన్ దానకిషోర్, హైదరాబాద్ సీపీ అంజనీకుమార్ పరిశీలించారు.

**లెక్కంపు కేంద్రంలోకి ఫోన్లు తేవొద్దు**

లెక్కింపు ప్రక్రియంతా రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో కొనసాగుతుంది. ప్రతి టేబుల్ వద్ద కౌంటింగ్ సూపర్‌వైజర్, అసిస్టెంట్ సూపర్‌వైజర్, మైక్రో అబ్జర్వర్ ఉంటారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన తర్వాత అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో రాండమ్ పద్ధతిలో ఏదైనా ఒక వీవీప్యాట్‌లో ముద్రిత ఓటరు స్లిప్పులను లెక్కిస్తారు. కౌంటింగ్ కేంద్రాలను ఆధీనంలోకి తీసుకున్న పోలీసులు 100 మీటర్ల దూరం వరకు నిషేధాజ్ఞలు విధించారు. సీసీ టీవీల ద్వారా పర్యవేక్షణ కొనసాగుతోంది. లెక్కంపు కేంద్రాల్లోకి సెల్‌ఫోన్ అనుమతించేది లేదని అధికారులు స్పష్టంచేశారు. భద్రతపై విపక్షాలు అనుమానాలు లేవనెత్తిన దృష్ట్యా స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల పోలీసు భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు.

**ప్రతి రౌండ్‌లో 14వేల ఓట్ల ఫలితాలు: రజత్‌కుమార్**

మొత్తంగా 2,379 రౌండ్లలో లెక్కింపు కొనసాగుతుందని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి రజత్ కుమార్ అన్నారు. ప్రతి రౌండ్‌లో 14వేల ఓట్ల వరకు ఫలితాలు వస్తాయని తెలిపారు.

అత్యధికంగా శేరిలింగంపల్లిలో 42 రౌండ్లు ఉంటాయని.. అతితక్కువగా బెల్లంపల్లిలో 15 రౌండ్లలో కౌంటింగ్ జరుగుతుందని చెప్పారు. లెక్కింపు అధికారులను రాండమ్ విధానంలో కేటాయిస్తున్నామన్నారు. అధికారులు, అభ్యర్థులు, ఏజెంట్లకు మాత్రమే కేంద్రంలోకి అనుమతి ఉంటుందని స్పష్టంచేశారు.

## అధీప్‌రాజ్ పాదయాత్రను జయప్రదం చేయాలి

### వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము



సబ్బవరం : అధీప్‌రాజ్ పాదయాత్ర జయప్రదము చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చిన విశాఖజిల్లా వైసీపీ నేత బీసీ సెల్ అధ్యక్షుడు కొటాన రాము పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో వున్న వైసీపీ కార్యాలయంలో సోమవారం కార్యకర్తలు మరియు బూత్ కమిటీ అధ్యక్షుని సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా కొటాన రాము పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెందుర్తి వైసీపీ సమన్వయకర్త అన్నంరెడ్డి అధీప్‌రాజ్ చేస్తున్న పాదయాత్రను జయప్రదం చేయాలని కార్యకర్తలను కోరారు. ముందుగా అధీప్‌రాజ్ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు పరవాడ మండలంలో రావాలి జగన్, కావాలి జగన్ అనే నినాదంతో జగన్‌కు సంఘీభావంతో పాదయాత్రను ఈనెల 3వతేదీ నుండి ప్రారంభించారన్నారు. 11వతేదీ మధ్యాహ్నం 3 గంటల నుండి సబ్బవరం మండలం పైడివాడ నుండి పాదయాత్రను అధీప్‌రాజ్ ప్రారంభిస్తారని అన్నారు. పార్టీ కార్యకర్తలు, బూత్ కమిటీ సభ్యులు ఈ పాదయాత్రలో పాల్గొని అధీప్‌రాజ్‌కు స్వాగతం పలకాలన్నారు. ప్రతీ గ్రామంలో పాదయాత్ర కొనసాగుతుందని, టీడీపీ ప్రభుత్వం అవినీతిపాలన గురించి ప్రజలకు వివరిస్తారని తెలిపారు. జగనన్నను ముఖ్యమంత్రిని చేయా లని ప్రజలకు పిలుపునిచ్చారు. మా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత అవినీతిరహితంగా పరిపాలన సాగిస్తామన్నారు. రాజన్న రాజ్యాంగం తీసుకువస్తామన్నారు. కులమతాలకు బేధం లేకుండా పథకాలను అమలుచేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో వనం అచ్చింనాయుడు, అజయ్‌రాజ్, సబ్బవరపు ముత్యాలునాయుడు, మోపాడ అప్పారాఉవ, కొటాన వెంకట రమణ, కోన సంజీవరావు, కె.సత్యన్నారాయణరాజు, పరవాడ వెంకట అప్పారావు, సబ్బవరపు సత్యన్నారాయణ(బుజ్జి), టి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



*విశాఖ సిఎంఆర్ సెంట్రల్‌లో సోమవారం సాయంత్రం తెలుగు టైటాన్స్ ప్రో కబడ్డీ టీం సందడి చేశారు. సిఎంఆర్ డైరెక్టర్ కుమారి మావూరి రాజేశ్వరి మరియు సిఎంఆర్ జిఎం.లింగమూర్తి తెలుగు టైటాన్స్ టీమ్‌కు సాలువా కప్పి సత్కరించారు. అదేవిధంగా తెలుగు టైటాన్స్ ఐ లవ్ సిఎంఆర్ యాన్‌వర్సరీ సేల్‌ను ప్రారంభించారు.*



# ఉర్జిత్ పటేల్ రాజీనామా



న్యూఢిల్లీ : ఆర్బీఐ గవర్నర్ ఉర్జిత్ పటేల్ రాజీనామా చేశారు. కేంద్ర ప్రభుత్వంతో ఘర్షణ వాతావరణం నెలకొన్న నేపథ్యంలో ఆయన రాజీనామా చేస్తారని గతంలో ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. వ్యక్తిగత కారణాలతో రాజీనామ చేస్తున్నట్లు ఆయన తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. భారతదేశ రిజర్వు బ్యాంకులో వివిధ పదవుల్లో సేవలందించడం గర్వకారణంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వానికి భారీ ఎదురు దెబ్బ తగిలినట్లేనని విశ్లేషకులు చెప్తున్నారు. 2016 నవంబరు 8న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పెద్ద నోట్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

ఈ భారీ నిర్ణయం ఉర్జిత్ పటేల్ ఆర్బీఐ గవర్నర్‌గా ఉన్నపుడే జరిగింది. 2016 సెప్టెంబరు 4న ఉర్జిత్ పటేల్ ఆర్బీఐ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు.

## వైసీపీపై మండిపడ్డ అచ్చెన్నాయుడు

అమరావతి: వైసీపీపై మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. బీసీలను చీల్చి రాజకీయ లబ్ధి పొందేందుకు వైసీపీ కుట్ర చేస్తోందని ఆరోపించారు. బీసీ సంక్షేమంపై ప్రతిపక్ష నేత జగన్ బహిరంగ చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. బీసీలు ఎప్పటికీ టీడీపీ వెంటే ఉంటారని, వైఎస్ కుటుంబం బీసీలను అణగదొక్కిందని మండిపడ్డారు. లోటు బడ్జెట్ ఉన్నా బీసీ సబ్ ప్లాన్ కు నిధులిచ్చామని అచ్చెన్నాయుడు తెలిపారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans, Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

## భీమిలి మత్స్యకారులకు మంత్రి గంటా భరోసా

భీమునిపట్నం : భీమిలి తీరంలో ఉన్న బోయవీధి మరియు ఎగువపేట మత్స్యకారులు మానవవనరుల శాఖామంత్రి శ్రీ గంటా శ్రీనివాసరావు కి మంత్రి క్యాంపు కార్యాలయంలో భీమిలి బీచ్ రోడ్డు విస్తరణ గురించి వినతి పత్రం అందజేసారు. బీచ్ రోడ్డు విస్తరణ జరిగితే మా ఇళ్ళు తో పాటు మా జీవనోపాధి కోల్పోతామని, తీరంలో ఉన్న మా విలువైన వేటసామాగ్రికి రక్షణ ఉండదని, మా కుటుంబాలు వీధిన పడతాయాని ఈమధ్యకాలంలో జోనల్ సిబ్బంది ఎటువంటి ప్రణాళికలు లేకుండా నోటీసులు ఇచ్చి మమ్ములను భయబ్రాంతులకు గురిచేస్తున్నారని వాపోయారు.

దీనికి మంత్రివర్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం అభివృద్ధి చెందుతున్న కాలంతో మనం మారాలని, బీచ్ రోడ్డు విస్తరిస్తే ఇంకా అందంగా ఉంటాదని అన్నారు. మీ బాధలు నాకు తెలుసని సముద్ర తీరంలో రక్షణ గోడ కట్టిన తరువాత, ముందుగా మీకు రోడ్డు విస్తరణలో ఎన్ని ఇల్లు పోతున్నాయో వారందరికీ సముద్రముకి దగ్గరలో ఇల్లులు కట్టించి ఇస్తామని అంతవరకు మీకు ఎటువంటి భయం అక్కరలేదని చెప్పారు.

జోనల్ సిబ్బంది ఇస్తున్న నోటీసులకు బయపడవద్దని మీరు నిశ్చిశితగా ఉండండని మత్స్యకారులకు పూర్తిస్థాయి భరోసా ఇచ్చారు . సముద్రముకి దగ్గరలో జోనల్ సిబ్బందితో కలసి స్థలం గుర్తించమని తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అద్యక్షులు గంటా నూకరాజు తెలిపారు. స్థలం గుర్తించిన వెంటనే ఈ ఇండ్ల నిర్మాణం చేపడదామని చెప్పారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ భీమిలి డివిజన్ అద్యక్షులు మరియు ఎగూపేట గ్రామాభివృద్ధి సేవా సంఘం అద్యక్షులు గంటా నూకరాజు,నాయుకులు కాసరపు నాగరాజు, తెడ్డు రామదాసు, కదిరి ఎల్లాజి, కదిరి జగన్నాధం, కొక్కిరి అప్పన్న, వాడమొదలు సత్యారావు, పైడిపల్లి నర్సింగరావు, వాడమొదలు కృష్ణ, అరసవిల్లి మంగ, వాడమొదలు పోలిరాజు తదితరులు పాల్గొన్నారు .









Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com